జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 82 | హైదరాబాద్, జనవరి 10 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## మన టీకాల కోసం
# ప్రపంచం ఎదురుచూస్తోంది

### ప్రవాసి భారతీయ దివస్‌లో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, జనవరి 9 (ప్రజాపాలన)** : మానవజాతిని రక్షించేందుకు రెండు స్వదేశీ టీకాలతో భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. మన టీకాల కోసం యావత్ ప్రపంచం ఎదురుచూస్తుండటమేగాక, అతిపెద్ద వ్యాక్సినేషన్ ప్రక్రియను ఎలా నిర్వహిస్తామని ఆసక్తిగా తిలకిస్తోందని తెలిపారు. 16వ ప్రవాసి భారతీయ దివస్ సదస్సును ప్రధాని మోదీ నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్‌లో ప్రజాస్వామ్యం బలంగా ఉందన్నారు. 'భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో.. పేదదైన, అక్షరాస్యత లేని ఆ దేశం విచ్ఛిన్నమవుతుందని అన్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యం అసాధ్యమని భావించారు. కానీ నేడు భారత్ ఐక్యమత్యమున్న దేశం. ప్రపంచంలో ఎక్కడైనా ప్రజాస్వామ్యం బలంగా, శక్తిమంతంగా, చురుగ్గా ఉందంటే.. అది భారత్‌లోనే' అని మోదీ తెలిపారు.

**ఔషధ కేంద్రంగా భారత్..**

కొవిడ్‌ను ఎదుర్కోవడంలో భారత్ ముందంజలో ఉందని మోదీ అన్నారు. మహమ్మారి సమయంలో దేశ ప్రజలందరూ కలిసికట్టుగా ఉన్నారని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యధిక రికవరీ రేటు.. అతి తక్కువ మరణాల రేటు ఉన్న దేశాల్లో మనది కూడా ఒకటని తెలిపారు. మానవజాతిని కరోనా వైరస్ నుంచి రక్షించేందుకు ఒకటి కాదు.. రెండు స్వదేశీ టీకాలతో భారత్ సిద్ధంగా ఉందన్నారు. ఇప్పుడు భారత్.. ప్రపంచ ఔషధ కేంద్రంగా మారిందని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న దేశాలకు మిగతా 2లో..

## గొర్రెల పంపిణీకి కేసీఆర్ ఆదేశాలు

హైదరాబాద్,జనవరి 09, ప్రజాపాలన : కరోనా కారణంగా నిలిచిపోయిన మొదటి విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సత్వరం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని గొల్ల కురుమలకు 75 శాతం సబ్సిడీపై గొర్రెల పంపిణీ చేపట్టగా మొదటి విడత చివరి దశలో కరోనా వల్ల పంపిణీ నిలిచిపోయింది. దాదాపు 30 వేల మందికి పైగా డీడీలు కట్టి ఉన్నారు. వారందరికీ తక్షణం




గొర్రెలు పంపిణీ చేయాలని పశుసంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను, అధికారులను సీఎం ఆదేశించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని సీఎం నిర్ణయించారు. మార్చిలో ప్రవేశపెట్టే బడ్జెట్ లో దీనికి సంబంధించి నిధులు కేటాయించనున్నట్లు సీఎం వెల్లడించారు.

## లంబాడీ తండాలో డబుల్ బెడ్రూం ఇండ్లు ప్రారంభం




హైదరాబాద్,జనవరి 09, ప్రజాపాలన : బాగ్‌లింగంపల్లిలోని లంబాడీ తండాలో కొత్తగా నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, మేయర్ బొంతు రామ్మోహన్‌తో పాటు స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. లంబాడీ తండాలో డబుల్ బెడ్రూం ఇండ్ల ప్రారంభించుకోవడంతో మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి ఆత్మకు శాంతి చేకూరుతుందని పేర్కొన్నారు. పండుగ వాతావరణంలో ఇండ్ల పంపిణీ జరగడం సంతోషకరమన్నారు. లంబాడీ తండాలో రూ. 10 కోట్ల 90 లక్షలతో 126 డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. ఒక్కో ఇంటిపై రూ. 9 లక్షలు ఖర్చు చేశామన్నారు. ఈ ఇండ్లను కిరాయికి ఇవ్వడం, అమ్మడం లాంటివి చేయొద్దు. పేదలపై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా ఇండ్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్లో రూ. 50 లక్షలు ధర పలికేలా ఇండ్లను పేదలకు కట్టించి ఇస్తున్నాం. పేదలు ఆత్మగౌరవంతో బతికేలా సకల సౌకర్యాలతో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం చేపట్టామన్నారు.

స్లమ్ ఫ్రీ నగరం కోసం కృషి

దేశంలో ఏ నగరంలో లేని విధంగా.. స్లమ్ ఫ్రీ నగరం కోసం కృషి చేస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. మీ పరిసరాలను మీరే పరిశుభ్రంగా ఉంచుకోవాలని లబ్దిదారులకు సూచించారు. దేశం గర్వపడే కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి ఇస్తున్నామని చెప్పారు. రూ. 18 వేల కోట్లతో రాష్ట్రంలో 2 లక్షల 72 వేల ఇండ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.

మిగతా 2లో..

## 'బర్డ్ ఫ్లూ' తెలంగాణలో లేదు:మంత్రి ఈటల



హైదరాబాద్,జనవరి 09, ప్రజాపాలన :తెలంగాణలో ఎక్కడా 'బర్డ్ ఫ్లూ' వైరస్‌కు సంబంధించిన ఆనవాళ్లు లేవని మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బర్డ్ ఫ్లూతో మన రాష్ట్రానికి వచ్చిన నష్టమేమీ లేదన్నారు. తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని కోరారు. నిమ్స్‌లో ఆధునీకరించిన అంకాలజీ డిపార్ట్‌మెంట్‌ను మంత్రి ఇవాళ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డైరెక్టర్ మనోహర్, ఎంఐఈఎల్ అధ్యక్షుడు పీపీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. 'ఈహెచ్ఎస్, ఆరోగ్యశ్రీ కింద రూ. 1,200కోట్లు ఖర్చు చేస్తున్నాం. అదనంగా సీఎం రిలీఫ్ ఫండ్‌కు నిధులు కేటాయిస్తున్నాం. రూ. 7,500 కోట్లు వైద్యరంగంపై ఖర్చు చేస్తున్నాం. రూ. 450కోట్లతో నిమ్స్‌లో సకల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నాం. వైద్యరంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని' పేర్కొన్నారు.

'రాష్ట్రంలో రెండోదశ వ్యాక్సిన్ డ్రైరన్ విజయవంతం అయింది. కేంద్రం ఎప్పుడు వ్యాక్సిన్ పంపినా వాక్సినేషన్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. రోజుకు 10లక్షలు మందికి వాక్సిన్ ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం. వాక్సినేషన్ కార్యక్రమం రెండు ఆస్పత్రుల్లో ఉంటుంది. తొలి వ్యాక్సిన్ నేనే వేయించుకుంటాను. కొత్త స్ట్రెయిన్‌కు భయపడాల్సిన పనిలేదని' మంత్రి వివరించారు.



### జనవరి 16 నుంచి టీకా పంపిణీ

వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం

దిల్లీ,జనవరి 09, ప్రజాపాలన : కరోనా కోరల నుంచి విముక్తి కల్పించే కొవిడ్ వ్యాక్సిన్ పంపిణీకి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. జనవరి 16 నుంచి టీకా పంపిణీ చేపట్టనున్నట్లు శుక్రవారం వెల్లడించింది. ప్రాధాన్యత క్రమంలో భాగంగా తొలుత దాదాపు మూడు కోట్ల మంది ఆరోగ్య సిబ్బంది, ఫ్రంట్‌లైన్ వర్కర్లకు టీకా ఇవ్వనున్నట్లు తెలిపింది. ఆ తర్వాత 27కోట్ల మంది 50ఏళ్ల పైబడిన లేదా ఇతర వ్యాధులతో బాధపడుతున్న 50ఏళ్ల లోపు వారికి అందించనున్నట్లు పేర్కొంది. 'వచ్చే వారంలో మకర సంక్రాంతి, లోహ్రి, మగ్ బిహు తదితర పండగలను దృష్టిలో పెట్టుకుని జనవరి 16 నుంచి టీకా పంపిణీ ప్రారంభించాలని నిర్ణయించాం' అని .శనివారం కేంద్రం ఓ ప్రకటనలో తెలిపింది. దేశంలో కరోనా పరిస్థితులు, కొవిడ్ వ్యాక్సిన్‌పై ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు సమీక్ష జరిపిన అనంతరం కేంద్రం ఈ ప్రకటన చేసింది. మిగతా 2లో..

## భారత భూభాగంలోకి చైనా జవాన్



లద్దాఖ్,జనవరి 09, ప్రజాపాలన : సరిహద్దు వివాదంతో లద్దాఖ్‌లో భారత్, చైనా మధ్య ప్రతిష్టంభన నెలకొన్న వేళ.. పొరుగు దేశం జవాను ఒకరు భారత భూభాగంలోకి రావడం కలకలం సృష్టిస్తోంది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఓ సైనికుడిని శుక్రవారం భారత బలగాలు అదుపులోకి తీసుకున్నాయి.

' శనివారం తెల్లవారుజామున పాంగాంగ్ సరస్సు దక్షిణ ప్రాంతంలో వాస్తవాధీన రేఖ వెంబడి భారత్ వైపు ఓ చైనా సైనికుడిని బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. ఆ జవాను వాస్తవాధీన రేఖను దాటి భారత భూభాగంలోకి రాగా.. బలగాలు కస్టడీలోకి తీసుకున్నాయి' అని ఆర్మీ అధికారులు వెల్లడించారు. నిబంధనల ప్రకారమే ఆ సైనికుడిని విచారిస్తున్నామని, సరిహద్దు దాటాల్సిన పరిస్థితులపై దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. జవాను గురించి చైనా సైన్యానికి కూడా సమాచారం అందించినట్లు వెల్లడించారు. కాగా.. చైనా జవాను భారత భూభాగంలోకి రావడం గత నాలుగు నెలల్లో ఇది రెండోసారి కావడం గమనార్హం. గతేడాది అక్టోబరులో తూర్పు లద్దాఖ్‌లోని డెమ్‌చోక్ సెక్టార్‌లో పీపుల్ లిబరేషన్ ఆర్మీ సైనికుడిని భారత బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. మూడు రోజుల దర్యాప్తు అనంతరం ఆ జవాను తిరిగి తమ దేశానికి వెళ్లారు. లద్దాఖ్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ ఘటనలు కలకలం రేపుతున్నాయి. మిగతా 2లో..

## ఇండోనేషియాలో విమానం అదృశ్యం

జకార్తా,జనవరి 09, ప్రజాపాలన : ఇండోనేషియాలో ప్రయాణికుల విమానం అదృశ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. జకార్తా నుంచి పోంటియానక్‌కు 62 మందితో బయల్దేరినహొఎయిర్ బోయింగ్ 737-500 శ్రీవిజయ విమానం ఆచూకీ గల్లంతైనట్టు అక్కడి అధికారులు వెల్లడించారు. జకార్తా విమానాశ్రయంలో టేకాఫ్ అయిన నాలుగు నిమిషాల్లోనే ఏటీసీతో సంబంధాలు తెగిపోవడం గమనార్హం. ఈ బోయింగ్ విమానం జాడ కోసం ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. రాడార్ సమాచారాన్ని విశ్లేషిస్తున్నట్టు ఇండోనేషియా రవాణా మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అదిత ఇరావతి తెలిపారు. నేషనల్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ, జాతీయ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ కమిటీ పరస్పర సమన్వయం చేసుకుంటూ ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నాయన్నారు.

మిగతా 2లో..





# పట్లూరు గ్రామంలో తల్లీ, కొడుకుల మృతి



## కట్టుకున్నోడు మోసం చేసి దూరమయ్యాడు
## జీవితంపై విరక్తి చెంది ఉసురు తీసుకున్నారు
## పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 09 ( ప్రజాపాలన ) : జీవితంపై విరక్తి చెంది ఉసురు తీసుకున్నారు. కట్టుకున్నోడు మోసం చేసి దూరమయ్యాడు. పూట గడవక ఒంటరి జీవితం భరించలేక జీవితంపై విరక్తి చెంది తల్లీ కొడుకులు ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని పట్లూరు గ్రామంలో జరిగింది. మర్పల్లి పోలీసులు బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మర్పల్లి మండలం కల్ ఖోడా గ్రామానికి చెందిన బోయిని అఖిల (24), ఆమె కుమారుడు రాము (3) ఇద్దరు పట్లూరు గ్రామములోని తాతయ్య ఇండ్ల హనుమయ్య వ్యవసాయ పొలం దగ్గర కొడుకు రాముపై తన ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడింది. శనివారం అఖిల తాతయ్య ఇండ్ల హనుమయ్య దంపతులు తన వ్యవసాయ పొలం దగ్గర పని కోసం వెళ్ళగా వ్యవసాయ పొలంలో తన మనుమరాలు అఖిల మునిమనుమడు రాము మంటల్లో కాలిపోయి విగతజీవిగా పడి ఉన్నారు. శవాల పక్కన ఐదు లీటర్ల పెట్రోల్ డబ్బా ఉంది. ఇద్దరు పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకోవడం వల్ల మంటలకు తాళలేక పరుగులు తీశారు. వారిరువురి శవాలు వ్యవసాయ పొలంలో చెల్లాచెదురుగా పడిపోయాయి. ఆత్మహత్య కంటే ముందు ఒంటిపై ఉన్న వెండి మెట్టెలు ఒక బ్యాగ్ కాళ్లకు చెప్పులు చున్ని పక్కకు వేసి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషయమై అఖిల తాతయ్య హనుమయ్య గ్రామ సర్పంచ్ ఇందిర అశోక్ కు సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన సర్పంచ్ పోలీసులకు గ్రామస్తులకు సమాచారం అందించారు. అఖిల మహారాష్ట్రకు చెందిన అమర్ సింగ్ అనే వ్యక్తితో గత ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ పెళ్లి చేసుకుంది. సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం దగ్గర ఉన్న ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్లులో వీరిరువురు పనిచేస్తూ పరిచయం పెళ్లి వరకు వచ్చింది. తల్లిదండ్రులను ఎదిరించి అమర్ సింగ్ తో పెళ్లి చేసుకొని బుధేరా చౌరస్తాలో ఒక అద్దె ఇంట్లో ఉంటూ జీవనోపాధి గడుపుతుంది. ఏడాది పాటు వారి కాపురం సవ్యంగా జరిగిన ఏడాది తరువాత వారికి ఒక బాబు పుట్టడంతో అఖిలకు కష్టాలు ప్రారంభమయ్యాయి. మహారాష్ట్రకు చెందిన అమర్ సింగ్ భార్య అఖిలకు చెప్పకుండా అదృశ్యమయ్యాడు. ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్ లో పని చేస్తూ పరిచయమైన అమర్ సింగ్ అడ్రస్ తెలియకపోవడంతో అఖిల తీవ్ర మానసిక క్షోభకు గురి అయింది. తన తల్లి ఇండ్ల బాగమ్మ తో బుధేరలో కలిసి ఉంటూ గత ఐదు సంవత్సరాలుగా జీవనోపాధి గడుపుతుంది. పూట గడవక, ఒంటరితనం భరించలేక జీవితంపై విరక్తి చెంది కొడుకు రాముతో కలిసి ఆత్మహత్యకు పాల్పడింది. కల్ ఖోడా గ్రామానికి చెందిన బోయిని దశరథ్ బాగమ్మ దంపతులకు నలుగురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. రెండవ కుమార్తె అఖిల ప్రేమ పెళ్ళి చేసుకుని ఊరికి రాలేక భర్త జాడ తెలియక మానసిక క్షోభ గురై ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. మర్పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

## పౌరహక్కుల సంఘం నేతలను భేషరతుగా విడుదల చేయాలి



జగిత్యాల, జనవరి 09 (ప్రజాపాలన): జగిత్యాలలో శనివారం అరెస్ట్ చేసిన పౌర హక్కుల సంఘం నేతలను వెంటనే పోలీసులు భేషరతుగా విడుదల చేయాలని తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డిలు డిమాండ్ చేశారు. శనివారం రోజున విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ పాదయాత్ర చేపట్టే ఏర్పాట్లలో నిమగ్నమైన వారిని అరెస్టులు చేయడం సిగ్గుచేటని అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉందని గుర్తు చేశారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామం నుండి ఆది సోమ వారాలలో నిర్వహించ తలపెట్టిన పౌరహక్కుల నేతలు రైతుల పాదయాత్రను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. అరెస్ట్ లు చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగవని రైతులంతా మరింత ఉధృతంగా ఉద్యమించే రోజులు వచ్చాయన్నారు. వెంటనే పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి భేషరతుగా ఎలాంటి ఆంక్షలు లేకుండ జగిత్యాల జిల్లా పోలీసులు అరెస్ట్ చేసిన పౌరహక్కుల నేతలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులను రైతు ఉద్యమకారులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఇండోనేషియాలో విమానం అదృశ్యం

(మొదటి పేజీ తరువాయి)

విమానం కూలిపోయిందా?

మరోవైపు, ఈ విమానం జావా సముద్రంలో కూలినట్టు అధికారులు భావిస్తున్నారు. హౌథౌజండ్ ద్వీపాల్లోహౌవిమాన శకలాలను జాలర్లుహౌగుర్తించినట్టుహౌస్థానిక మీడియా పేర్కొంటోంది. ఈ విమానం అదృశ్యంపైహౌసంబంధిత విమానయాన సంస్థ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. జకార్తా నుంచి పోంటియానక్ వెళ్లేందుకు 90నిమిషాల సమయం పడుతుందని పేర్కొంది. ఈ విమానంలో 56మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో కలిపి మొత్తంగా 62మంది ఉన్నట్టు స్పష్టంచేసింది.

ఆ బోయింగ్ 27ఏళ్ల నాటిది.!

ఇండోనేషియాలోని పశ్చిమ కలిమంటన్ ప్రావిన్స్‌లోని పోంటియానక్‌కు బయల్దేరిన ఈ బోయింగ్ 737-500 విమానం 27 ఏళ్ల నాటిదిగా గుర్తించారు. మరోవైపు, విమానం జాడ తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తున్నట్టు శ్రీవిజయ విమానయాన సంస్థ తెలిపింది. హౌఅయితే, ఈ విమానం ఇటీవలి సంవత్సరాల్లో రెండు ప్రమాదాలకు కారణమైన 737 మ్యాక్స్ బోయింగ్ రకం కాదు. 2018 అక్టోబర్ 29న ఇండోనేషియాలోని లయన్ ఎయిర్‌కు చెందిన బోయింగ్ 737 మ్యాక్స్ విమానం జకార్తాలో టేకాఫ్ అయిన 12 నిమిషాల్లోనే కూలిపోయింది. ఈ ఘోర ప్రమాదంలో 189 మంది ప్రాణాలు కోల్పోవడం అప్పట్లో విషాదం నింపింది. ఇండోనేషియాలో రవాణా సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉండటంతో అక్కడ ప్రమాదాలు సర్వసాధారణంగా జరుగుతుంటాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఎక్కువ రద్దీకి తోడు మౌలిక వసతులు సరిగా లేకపోవడం, భద్రతా ప్రమాణాలు కూడా పాటించకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతుంటాయని చెబుతున్నారు.

## లంబాడీ తండాలో డబుల్ బెడ్రూం ఇండ్లు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

పట్టాలు ఇప్పించాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి

డిఫెన్స్ భూముల్లో పట్టాలు ఇప్పించేలా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి చేయాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ఎలా ఉన్న ఎన్నికల తర్వాత అభివృద్ధి కోసం అందరం కలిసి సమన్వయంతో పని చేయాలి. రాజకీయాల్లో పోటీ ఉండాలి కానీ, కొట్లాటలు సరికాదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## జనవరి 16 నుంచి టీకా పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ సెక్రటరీ, పీఎం ప్రధాన కార్యదర్శి, ఆరోగ్యశాఖ కార్యదర్శి, ఇతర సీనియర్ అధికారులతో మోదీ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో టీకా పంపిణీ సన్నాహాల గురించి ప్రధాని అధికారులను అడిగి తెలుసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రెండు స్వదేశీ టీకాల అత్యవసర వినియోగానికి కేంద్రం ఇటీవల అనుమతులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన కొవాగ్జిన్, ఆక్స్‌ఫర్ట్-ఆస్ట్రాజెనెకా సౌజన్యంతో సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారు చేసిన కొవిషీల్డ్ టీకాలకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. వ్యాక్సిన్ పంపిణీ కోసం నిన్న దేశవ్యాప్తంగా డ్రైరన్ చేపట్టింది. ఈ డ్రై రన్ ఫలితాల ఆధారంగా టీకా పంపిణీపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత కొన్ని రోజులుగా భారత్‌లో కరోనా కేసులు కాస్త తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం దేశంలో 2,24,190 వైరస్ క్రియాశీల కేసులున్నాయి.

## భారత భూభాగంలోకి చైనా జవాన్

(మొదటి పేజీ తరువాయి)

తూర్పు లద్దాఖ్‌లో సరిహద్దు వివాదంతో గతేడాది మే నుంచి ఇరు దేశాల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. ఆ తర్వాత జూన్‌లో గల్వాన్ లోయలో ఇరుదేశాల జవాన్ల ఘర్షణలతో పరిస్థితి తీవ్రంగా మారింది. ఉద్రిక్తతలపై ఇరు దేశాలు ఇప్పటికే పలుమార్లు సైనికపరమైన చర్చలు జరిపినప్పటికీ పరిష్కారం లభించలేదు. గల్వాన్ ఘర్షణల్లో 20 మంది భారత జవాన్లు ప్రాణాలు కోల్పోగా.. చైనావైపు కూడా చాలా మందే మరణించారు.

## అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్య చికిత్స

### జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 09 ( ప్రజాపాలన ) : వికారాబాద్ నియోజకవర్గంలోని పెండ్లిమడుగు, ఎర్రవల్లి, నారాయణపూర్ గ్రామాలలో ప్రజలు అనుమానాస్పద స్థితిలో కళ్ళు తిరిగి పడిపోయిన ఘటనలో పలువురు ఆసుపత్రిలో చేరటంతో జిల్లా కలెక్టర్ పౌసుమి బసు, వికారాబాద్ శాసనసభ్యులు డా. మెతుకు ఆనంద్ లు కలసి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి భాదితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అశ్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఎవరు అధైర్య పడవద్దని తెలిపారు. అవసరమైతే మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు హైదరాబాద్ ఆసుపత్రులకు తరలిస్తామని తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ఆస్పత్రులను వైద్యానికి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. బాధితులకు జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఎవ్వరు అధైర్యపడకూడదు అని తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యాధి బారిన వడ్డవారి ప్రాణాలు కాపాడటం మరియు దాని తీవ్రతను తగ్గించటం కీలక అంశమని అన్నారు. ప్రాథమిక చికిత్స కింద తీసుకోవాల్సిన పలు సలహాలు, సూచనలు అందించారు. అశ్వస్థతతో వికారాబాద్ ఏరియా ఆసుపత్రిలో 49 మంది, మహావీర్ లో 4, శ్రీ సాయి డెంటల్ ఆసుపత్రి లో 2, ఉస్మానియా ఆసుపత్రి లో 2 మొత్తం 57 కేసులు నమోదు కాగా ప్రస్తుతం అందరి ఆరోగ్యం నిలకడగా ఉన్నదని డిఎం అండ్ హెచ్ఒ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఒ సుధాకర్ షిండే, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, మున్సిపల్ చైర్మన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



పాలేరు కూసుమంచి జనవరి 9 ప్రజాపాలన :ఖమ్మం జిల్లా పాలెం నియోజకవర్గం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో పాలేరు: ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకను శనివారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాప్ కార్యాలయంలో టిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, నాయకుల మధ్య ఘనంగా జరుపుతున్నారు. పుట్టినరోజు వేడుకల్లో ఆయన సతీమణి విజయమ్మ, కూతురు దీపికా సోదరుడు జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ని ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి కట్ చేశారు.జన్మదిన వేడుకకు నేలకొండపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఉన్నం బ్రహ్మయ్య, డిసిసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్,జడ్పిటిసీ వరప్రసాద్ లు హాజరై ఉపేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కాగా ఉపేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేశారు.రూరల్ అనాథ ఆశ్రమంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.అలాగే నియోజకవర్గంలో ఎమ్మెల్యే పలుచోట్ల కేక్ కట్ చేశారు.కుటుంబ సభ్యులతో కూసుమంచిలోని శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా పని చేస్తానని అన్నారు.అందరికి అందుబాటులో ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీపీలు పార్టీ అధ్యక్షుడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన కల్తీ కల్లు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 09 ( ప్రజాపాలన ) : పొద్దస్తమానం వ్యవసాయ పనులు చేసి అలసిన శరీరాలకు తాత్కాలిక ఉపశమనం పొందుటకు గ్రామీణులు కల్లు తాగుతారు. ఒక్క కల్లు సీసా ధర 10 రూపాయలు ఉండడంతో కల్లు తాగడానికే ఎక్కువగా ఇష్టపడుతారు. తక్కువ ధర, మస్తు నిషా ఉండడంతో కాయకష్టం చేసే ప్రతి ఒక్కరు కల్లునే తాగాలనుకుంటారు. కల్లును అమ్మేవారు మాత్రం ధనార్జనే ప్రథమ లక్ష్యంగా వ్యాపారం చేస్తారు. ఈత చెట్లు, తాటి చెట్ల నుండి తీసే కల్లు నామ మాత్రమే ఉంటుంది. ఒరిజనల్ కల్లు తక్కువ, కృత్రిమ కల్లు ఎక్కువ. కల్లు విక్రయదారులు సిండికేట్ గా ఏర్పడి కల్లు డిపోలను ఏర్పాటు చేసుకొని కృత్రిమ కల్లును తయారు చేసుకుంటారు. ప్రకృతి కల్లు మాత్రం కంటికి, నాలుక రుచికి కూడా కనబడదు. విక్రయదారులు మాత్రం కృత్రిమ కల్లును తయారు చేసి అమ్మడానికి పెద్ద పెద్ద డ్రమ్ములను, హౌజ్ లను ఏర్పాటు చేసుకుంటారు. కల్తీ కల్లును నిషేధిత పదార్థాలైన క్లోరో హైడ్రేట్, డైజోఫామ్, అల్ఫాజోలమ్ లతో తయారు చేసి డబ్బులు దండుకుంటున్నారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని పెండ్లిమడుగు గ్రామానికి చెందిన కిష్టారెడ్డి కల్తీ కల్లు తాగి చనిపోయాడని గ్రామ సర్పంచ్ కేరెల్లి బుచ్చిరెడ్డి, గ్రామస్థులు తెలిపారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పెండ్లిమడుగు గ్రామానికి వెళ్ళి మృతి చెందిన కిష్టారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎక్సైజ్ అధికారి వరప్రసాద్ ను ఫోన్ ద్వారా వివరణ అడుగగా కల్తీ కల్లు తాగడంతోనే చనిపోయాడని నిర్ధారించలేమని వివరించారు. కల్లు కల్తీ అయ్యిందా కాలేదా అనే వివరాలు తెలుసుకునేందుకు పరీక్షలకు పంపించామని అన్నారు. పూర్తి రిపోర్ట్ వచ్చిన తరువాత కల్తీ కల్లా, మంచి కల్లా నిర్ధారణ అవుతుందన్నారు.

## యువత క్రీడలలో రాణించాలి

### సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 09(ప్రజా పాలన): గ్రామీణ యువత క్రీడలు రాణించాలని సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ అన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలంలోని గంటల గూడా గ్రామములో" భీమన్న దేవుని" వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో గెలుపొందిన క్రీడలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అలీ బిన్ అహ్మద్ మాట్లాడుతూ క్రీడలు (ఆటలు)ఆడడంతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం గా ఉంటుందన్నారు. ఈ పోటీలలో 30 టీములు పాల్గొనగా అందులో గెలుపొందిన మాలన్ గొంది టీం ప్రథమ బహుమతిగా రూ 5001, కాప్రి టీం ద్వితీయ బహుమతి గా రూ 3501, నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ రాజు, పోచయ్య తిరుపతి, పిడి రియాజ్, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలి

### ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను అమలు చేయాలి
### బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మేలా గతి సుజిత్
### బీజేవైఎం నాయకుల అర్ధనగ్న ప్రదర్శన



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 09(ప్రజాపాలన): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలలో భర్తీ చేయాల్సిన 2లక్షల ఉద్యోగాల కొరకై ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ ను విడుదల చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మేలా గతి సుచిత్ డిమాండ్ చేశారు. బీజేవైఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్, రాష్ట్రీయ రహదారిపై బీజేవైఎం నాయకులు కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా రాష్ట్రంలో రెండవ సారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు తక్షణం నిరుద్యోగ భృతిని చెల్లించాలన్నారు. కరోనా, లాక్ డౌన్, కారణంగా 9 నెలలుగా వేతనాలు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, లెక్చరర్ల కు, తక్షణమే 9 నెలల గౌరవ వేతనాన్ని అందించి వారిని ఆదుకోవాలన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రాజ్యాంగబద్ధంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. 2023 లో టిఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగిపోవడం తప్పదన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లు సప్త శ్రీనివాస్, మేడి కార్తీక్, ఉపాధ్యాయులు మందాడి సుధాకర్, రాంబాబు. శ్రీకాంత్ చారి, కార్యదర్శులు రామగిరి వెంకటేష్, సంజీవ్, కాగజ్ నగర్ పట్టణ అధ్యక్షుడు రవికాంత్, బెజ్జూర్ మండల అధ్యక్షుడు నరేష్, రెబ్బెన మండల అధ్యక్షుడు భరత్, నాయకులు సంజు శశి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన మల్లాపూర్ ఎంపిడిఓ పదవి విరమణ

### ఎంపిడిఓ గజవెల్లి కొటేశ్వర్ రావు వారి సతీమణి లీలావతికి ఘన సన్మానం





మల్లాపూర్ (ప్రజాపాలన): మల్లాపూర్ మండల ఎంపిడిఓ గజవెల్లి కొటేశ్వర్ రావు యొక్క పదవీవిరమణ కార్యక్రమము డిసెంబర్ 31న గురువారం ఘనంగా నిర్వహించటం జరిగింది. ఎంపిడిఓ కొటేశ్వర్ రావు మాట్లాడుతూ మల్లాపూర్ మండల అధికారుల, ప్రజాపతినిధుల, నాయకుల మరియు ప్రజాలయొక్క మన్నన, ప్రేమాభిమానాన్ని పొంది నందుకు చాలా సంతోషంగా ఉందని ఉద్యోగికి విరమణ సహజం అని మిమ్మల్ని వదిలి వెళ్తున్నందుకు చాలా బాధగా ఉందని అన్నారు. సమావేశానికి హాజరైన ఉన్నత అధికారులు నాయకులు ఎంపిడిఓ కొటేశ్వర్ రావు మరియు వారి సతీమణి లీలవతికి పుష్పగుచం అందించి శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కదుర్క నర్సయ్య, గతంలో ఇక్కడే ఎంపిడిఓ గా బాధ్యతలు నిర్వహించిన గంగుల సంతోష్ కుమార్, మాజీ ఎంఈఓ పినంశెట్టి శ్రీనివాస్ మరియు అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సెక్రెటరీలు పాలుగొని ఎంపిడిఓ సేవలు మారువలేమని సోకతప్త హృదయంతో వీడ్కోలు పలికారు.

# అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలి

### విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 09 ( ప్రజాపాలన ) : వికారాబాద్ జిల్లాలో కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. శనివారం జిల్లా పరిధిలోని పలు గ్రామాలలో కల్తీ కల్ఉ తాగి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చేవెళ్ల, వికారాబాద్ ఎమ్మెల్యే లు కాలే యాదయ్య, డాక్టర్ మెతుకు ఆనంద్, కలెక్టర్ పౌసుమి బసులతో కలిసి బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యేలు ఉదయం నుండి గ్రామాల్లో ఉండి పరిస్థితిని సమీక్షిస్తున్నారని వివరించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అస్వస్థతకు గురైన వారి సాంపుల్స్ సేకరించి లాబ్ లకు పంపటం జరిగిందని పేర్కొన్నారు. 12 గ్రామాలలో ఉదయం నుండి ఒకే రకమైన లక్షణాలతో పలువురు అస్వస్థతకు గురయ్యని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించటం జరిగిందన్నారు. ఎలాంటి ఆందోళన అవసరం లేదని, 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంచామని భరోసా కల్పించారు. అందరి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందన్నారు. కళ్ళు తిరిగి పడి పోవటంతో పాటు పలువురికి ఫిట్స్ వచ్చినట్లు, కింద పడి పోవటంతో స్వల్ప గాయాలు కూడా అయ్యాయని అన్నారు. అందరికి చికిత్సలు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నామని చెప్పారు. ఆయా గ్రామాల్లోని ఇతర ప్రజలు కూడా పరిస్థితి అదుపులో వచ్చే వరకు డ్రైవింగ్, విద్యుత్ పనులు, వ్యవసాయ బావుల వద్దకు, ఇతరత్రా పనులకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# జిల్లా కేంద్రంలో నకిలీ నోట్ల కలకలం

### తాజాగా కూరగాయల మార్కెట్ లో మహిళ కు దొంగనోట్లు ఇవ్వడంతో వెలుగులోకి
### దొంనోట్లు కలిగి ఉన్న వ్యక్తి ని పట్టుకుని పోలీసులకు అప్పజెప్పిన స్థానికులు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి09, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లా కేంద్రంలో నకిలీ నోట్లు వ్యవహారం కలకలం రేపుతోంది. స్థానిక కూరగాయల మార్కెట్ లో దొంగ నోట్లు చలామని చేస్తున్న వ్యక్తి ని పట్టుకుని స్టంబానికి కట్టేసి పోలీసులకు సమాచారం అందించారు స్థానికులు. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం నర్సింగాపూర్ కి చెందిన రౌడీ షీటర్..? మంచిర్యాల మార్కెట్లో దొంగ నోట్ల తో శనివారం దొరికాడు. ఇతనిని మార్కెట్లో ఉన్న కూరగాయల వ్యాపారులు స్తంభానికి కట్టేసి కొట్టిన వీడియో లు సోషల్ మీడియా లో చక్కర్లు కొడుతున్నాయి.

గతంలో దొంగ నోట్ల చలామని బీజాలు

గతంలో లక్షెట్టిపేట కేంద్రంగా నకిలీనోట్ల దందా యథేచ్ఛగా సాగింది. ఈ వ్యవహారంలో కీలక నిందితుడు పత్తి వ్యాపారం ముసుగులో దశాబ్దకాలంగా ఈ ప్రాంతం లో దొంగనోట్లు చెలామణి చేస్తూ కోట్లకు పడగెత్తి నట్లు తెలుస్తోంది. కోటపల్లి మండలానికి చెందిన ఓ రైతుకు ఇచ్చిన రూ. 50 బండల్‌లో తొమ్మిది దొంగనోట్లు రావడంతో ఈ బాగో తం వెలుగుచూసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీస్‌శాఖ రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించింది. మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి, జన్నారం, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాలతో పాటు పక్కనే ఉన్న జగిత్యాల జిల్లాలో ని ధర్మపురి, వెల్గటూరు, ధర్మారం మండలాల్లో పత్తి వ్యాపారం చేస్తూ సోదరుడి సాయంతో పదేళ్లుగా యథేచ్ఛగా నోట్ల చలామణి చేస్తూ వచ్చాడు. ఈ క్రమంలోనే లక్షెట్టిపేట పట్టణంతో పాటు దొనబండ, హాజీ పూర్, మంచిర్యాల, కరీంనగర్, హైదరాబాద్‌లాంటి నగరాల్లో పెద్దఎత్తున ఆస్తులు కూడబెట్టాడంటా. ఇందులో చాలావరకు బినామీల పేరిటే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం ఇలా సాగుతుండగానే అన్నదమ్ముల నడు మ విభేదాలు తలెత్తాయి. దీంతో వ్యాపారి సోదరుడు పోలీసులను ఆశ్రయించి, న్యాయం కోసం వేడుకు న్నాడనే వార్తలూ వినిపించాయి. ఐతే పోలీసులు పక్క ప్రణాళికతో దొంగనోట్ల ముఠాను సమూలంగా అంతంచేశారు.

ఏనోటు నకిలిదో

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు నకిలీ నోట్ల వ్యవహారం తో ఆందోళన చెందుతున్నారు. నకిలీ నోటు ఏలా ఉంటుంది, దానిని ఏలా గుర్తు పట్టాలి అనే చర్చలు జరుగుతున్నాయి. నిరక్షరాస్యులైన వారు , వృద్ధులు ఈ నకినోట్ల వ్యవహారం పై చాలా ఆందోళన చెందుతున్నారు. పోలీసులు నకిలీ రాయుళ్ళ వ్యవహారాలను కూకటి వేళ్ళతో నహా వెళికి తీసి సమూలంగా అంతంచేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఆందోళన బాట పట్టి న ఎస్టీపిపీ కార్మికులు

### తమ సమస్యలు పరిష్కారించాలని డిమాండ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,/జనవరి 9, ప్రజాపాలన : జిల్లా లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ)లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని , చదువు సంబంధించిన విభాగాల్లో పని కల్పించి పర్మినెంట్ చేయాలని కోరుతూ శనివారం విధులు బహిష్కరించి ఆందోళనకి దిగారు కార్మికులు. ప్లాంటులో పవర్ మేక్ ఆఫీస్ ముందు నాలుగు గంటల పాటు నిరసన తెలియజేశారు. దీంతో పవర్ మేక్ ఎస్టీపిపి జనరల్ మేనేజర్ శంకర్ రావు, హెచ్ ఆర్ మధు లు దిగివచ్చి కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులు వారి సమస్యలు వివరించారు. యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని గత నాలుగు సంవత్సరాలుగా మభ్య పెడుతున్నారని వారికి జరిగిన అన్యాయాన్ని గుర్తు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎస్టీపీపీ మెయిన్ గేట్ ముందు ప్రెస్ మీట్ నిర్వహించి వారి గోడు మీడియా కు చెప్పుకునారు. కార్మిక నాయకులు రాజేందర్ రెడ్డి, భాస్కర్ లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ కాంట్రాక్టు వర్కర్స్ కష్టాన్ని గుర్తించడం లేదని నాలుగు ఏళ్లుగా రికార్డు స్థాయిలో లాభాలు పొందుతున్నప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడం లేదని అన్నారు. సింగరేణి సంస్థ కోల్ ఇండియా లో అమలు అవుతున్న జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . కార్యక్రమంలో ఎస్టీపిపి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి జనరల్ సెక్రటరీ భాస్కర్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు కృష్ణ రాజు సురేందర్ కిషన్ రెడ్డి సత్యనారాయణ అంజి రెడ్డి తదితర కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 10, జనవరి 2020

# సెక్యులరిజం, స్వేచ్ఛలను కాపాడాలి

వివాహానంతరం మత మార్పిడిని నేరంగా పరిగణించేలా బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన వివాదాస్పద చట్టాల రాజ్యాంగబద్ధతను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించడం ఆహ్వానించదగింది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు తీసుకొచ్చిన మత మార్పిడి నిరోధక చట్టాల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ 'సిటిజన్ ఫర్ జస్టిస్ అండ్ పీస్' అనే స్వచ్ఛంద సంస్థ, న్యాయవాది విశాల్ ఠాక్రే దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు వెంటనే స్టే ఇవ్వకపోయినా విచారణకు స్వీకరించడం వల్ల వాటికి రాజ్యాంగబద్ధత లేదని తేలడంతోపాటు ఆయా ప్రభుత్వాల మతోన్మాద పోకడలను ఎండగట్టడానికి కూడా దోహదపడుతుందని ఆశించవచ్చు. ఈ చట్టాల్లోని కొన్ని నిబంధనలు దౌర్జన్యపూరితమైనవనీ, ప్రభుత్వం అనుమతితోనే ఎవరైనా పెళ్లి చేసుకోవాలనడం విచారకరమన్న పిటిషనర్ల వాదన ఎంతో సబబైనది. ఆ చట్టాల్లోని అనేక నిబంధనలు భారత రాజ్యాంగం దేశ పౌరులకు ప్రసాదించిన లౌకికవాదం, సమానత్వ హక్కులను ఉల్లంఘిస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 పేర్కొన్న ప్రాథమిక హక్కులైన వ్యక్తి స్వేచ్ఛ (లిబర్టీ), గౌరవాలకు (డిగ్నిటీ) ఈ చట్ట నిబంధనలు భంగం కలిగిస్తున్నాయి. పెళ్లి తర్వాత మతం మారాలనుకునేవారు రెండు నెలలు ముందుగాను, సదరు మార్పిడి ప్రక్రియ నిర్వహించేవారు ఒక నెల ముందు జిల్లా మెజిస్ట్రేట్ (కలెక్టర్)కు సమాచారం అందజేయడమేగాక ఎవరి బలవంతం లేకుండా మతం మార్చుకున్నారని రుజువు చేయాల్సిన బాధ్యత కూడా వారిపైనే మోపడం దారుణం. ఆ చట్టాలను ఉల్లంఘించి మత మార్పిడి జరిగినట్టు రుజువైతే సదరు వ్యక్తికి ఆరు నెలల నుండి మూడేళ్ల వరకు జైలు, ఆ ప్రక్రియ నిర్వహించినవారికి ఐదేళ్ల జైలు శిక్షను విధిస్తారట! కఠినమైన శిక్షలతో ప్రజలను ముఖ్యంగా మైనారిటీ మతస్తులను భయభ్రాంతులను చేయాలన్న ఆయా ప్రభుత్వాల దుష్ట చింతన స్పష్టమవుతోంది. ఇప్పటికే ఈ చట్టాల కింద ఆయా రాష్ట్రాల పోలీసులు పలువురిని అరెస్టు చేశారు కూడా. దుర్మార్గమైన ఈ తరహా చట్టాలను మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాలూ తీసుకొచ్చాయి. ఇంకొన్ని 'కాషాయ' ప్రభుత్వాలు అందుకు బరి తెగించవచ్చు కూడా! వివాహం, మత విశ్వాసం వంటివి పూర్తిగా వ్యక్తిగతమైనవి. ఆయా వ్యక్తులు తమకు నచ్చిన మత విశ్వాసాలను ఆచరిస్తారు. నచ్చకపోతే వాటిని విడనాడి మరో మతానికి మారుతారు. మేజర్లయితే తాము ఇష్టపడినవారిని వివాహం చేసుకుంటారు. భారత రాజ్యాంగం పౌరులందరికీ కల్పించిన ప్రాథమిక హక్కుల్లో ఇవీ భాగమే. 'దుస్తులు, ఆహారం, ఆలోచనలు, సైద్ధాంతిక భావాలు, ప్రేమ, జీవిత భాగస్వామ్యం వంటి అంశాలు పూర్తిగా వారి వ్యక్తిగతమైనవి. భాగస్వామిగా ఎవరిని ఎంపిక చేసుకోవాలన్నది కానీ పైన పేర్కొన్న అంశాలకు సంబంధించి గానీ ప్రభుత్వం లేదా చట్టం ఏ ఒక్కరినీ నియంత్రించజాలవు' అని సర్వోన్నత న్యాయస్థానం హదియా కేసులో విస్పష్టంగా తీర్పునిచ్చింది. 'తన జీవితానికి సంబంధించిన ప్రధాన విషయాల్లో నిర్ణయించుకోవడం ఆ వ్యక్తి స్వయంప్రతిపత్తికి సంబంధించిన అంశం. ప్రేమ, పెళ్లికి సంబంధించి ఒక (మేజర్) వ్యక్తి హక్కు విషయంలో ప్రభుత్వం లేదా చట్టం జోక్యం చేసుకుంటే సదరు వ్యక్తి స్వేచ్ఛపై తీవ్ర ప్రభావం (చిల్లింగ్ ఎఫెక్ట్) వుంటుందని పుట్టుస్వామి కేసు తీర్పులో సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి ఎన్నో ప్రముఖ తీర్పులున్నా బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి చట్టాలు తీసుకురావడం న్యాయవ్యవస్థ పైన, రాజ్యాంగం పట్ల వారికి ఏమాత్రం గౌరవం లేదన్న విషయాన్ని తేటతెల్లం చేస్తోంది. భారత రాజ్యాంగాన్ని, కోర్టు తీర్పులను కాదంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన 'మత మార్పిడి' చట్టాలను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేస్తుందని సెక్యులర్ వాదులు, ప్రగతి కాముకులు ఆశిస్తున్నారు. లేకపోతే భారత దేశ మౌలిక లక్షణాల్లో ఒకటైన సెక్యులరిజం మరింత ప్రమాదంలో పడుతుంది. రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తి స్వేచ్ఛకు ముప్పు కలుగుతుంది. పౌరులారా బహుపరాక్!

## సాహిత్యప్రపంచంలో ఉప్పెన 'మద్దూరి నగేష్ బాబు '

**( నేడు 'మహాకవి మద్దూరి నగష్ బాబు' 16 వ వర్ధంతి )**

మీరెప్పుడైనా ఉప్పెననూ చూసారా. ఒకవేళ చూస్తే తట్టుకోగలరా !అదిగో అలాంటిఉప్పెన పేరే ' మద్దూరి నగేష్ బాబు 'తెలుగు సాహిత్యం లో పెను ఉప్పెన సృష్టించిన కవి మద్దూరి నగేష్ బాబు ' కవిత్వాన్ని పల్లెల్లోనుంచి, దళిత తల్లుల ఆవేదనలు నుంచి కవిత్వాన్ని బయటకు తీసుకొచ్చాడు. అప్పటిదాకా సాగిన కవిత్వం వేరు .మద్దూరి నగేష్ బాబు మొదలెట్టిన తర్వాత వచ్చిన కవిత్వం వేరు. ఇతర కవులపై మద్దూరి నగేష్ బాబు ముద్ర అంత ఉంది. ఉద్దండ కవులు అనుకున్న వాళ్లేఒక్కసారి వాళ్ళ కవిత్వాన్ని తొంగి చూసుకున్నారు. కవిత్వాన్ని సరైన మార్గంలో పెట్టినవాడు. ముఖ్యంగా ఎవరి కవిత్వాన్ని వాళ్లు సరిచేసుకుని. దళిత కవిత్వం – దళితేతర కవిత్వం స్పష్టంగామద్దూరి నగేష్ బాబు కవిత్వం రాసినాక భయటపడింది. తెలుగు సాహిత్యంలో రెండవ రాకడ ప్రారభం మద్దూరి నగేష్ బాబుతోనే. పదునైన దళిత పదాలతో, దళిత యాసతో పల్లెబతుకులను చీత్రికపట్టి చూపెట్టాడు మద్దూరి. ప్రపంచాన్ని అణుబాంబు ఎంత వినాశనం చేసిందో. తెలుగు సాహిత్యంలో 'మద్దూరి నగేష్ బాబు 'కవిత్వం దళిత బతుకులను ప్రపంచానికి చూపెట్టింది. యే కవిత రాసిన అది తన బతుకులోనుంచే రాసాడు. కవిత్వం – జీవితం రెండు ఒకేలా బతికిన కవి. మాటైనా – కవితైనా ఒక ప్రవాహంలా దూసుకెళ్తుంది. మద్దూరి నగేష్ బాబు బతికినంత కాలం తోటి కవులు చాలా మంది ' కవిత్వాన్ని రాయకుండా కలాలు పక్కనెట్టారు. కొంత మంది ఎప్పుడు 'చస్తార్రా వీడు 'అనుకున్నారు. రచ్చబండ , వెలివాడ ,మీరెవ్వూట్లూ,నరలోక ప్రార్థన, గోదావరి , లోయ , పుట్ట ,కవిత్వాలు తెలుగు సాహిత్యాన్ని కొంత కాలం నిద్రలేకుండా చేసింది. అలెక్సీ హెలి ' రూట్స్ ' ( ఎడుతరాలు )నవల చదివి చాలా మంది నిద్రపోలేదు. అలాగే మద్దూరి నగేష్ బాబు కవితా సంపుటాలు చదివితే అంతకంటే ఎక్కువ రేట్లుదళితుల బతుకుల గురించి ఆలిచించ కుండా ఉండలేరు. ఇతర కవులతో కొంత సంకర కవిత్వం అని కాస్త సిగ్గుపడదం ,ఊరు – వాడ లాంటిసంకర కవిత్వం తీసుకొచ్చారు. అందుకే మద్దూరి నగేష్ బాబు కవితా సంపుటాలుఇప్పుడు ఒకటి కూడా లేదు. కొత్తగా ప్రచురిస్తే తప్పా !కవి ప్రభావం తప్పకుండా ప్రపంచంపై పడినట్టేఈ కవి ప్రభావం ప్రపంచంలో తోటి కవులపై పడింది. ఎంత కాలం బతికాం కాకుండా. బతికినంత కాలంకొలిమి నిప్పులపై కాలినట్టు కాలిపోయాడు. కవిత్వం జీవితమైంది , జీవితమే కవిత్వంలా బతికాడు.' అతను బతికింది కొంతకాలమైన బలమైన ముద్ర తెలుగు సాహిత్యంలో ఉంది. అందుకే కవిత్వంలో మద్దూరి నగేష్ బాబుతో రెండవ రాకడ మొదలైంది అంటారు. ఏదిఏమైనాతెలుగు సాహిత్యంలో పెను ఉప్పెన ' మద్దూరి నగేష్ బాబు'.

**తంగిరాల సోని**
**96 766 09 234**

## కొత్త సంవత్సరం

కొత్త సంవత్సరం రావాలి
కొత్త జీవితాలను అందించాలి
కోరిన కోర్కెలు తీర్చాలి
నాయకుల బుద్ధిని మార్చాలి
మంచి పనులను చేయించాలి
విద్యా బుద్ధులను కల్పించాలి
భావి పౌరులను అందించాలి
భవిష్యత్తు అందంగా మార్చాలి
బంగారు భవితను ఇవ్వాలి
వర్షాలను సకాలంలో కురిపించాలి
అన్నదాతలను ఆదుకోవాలి
పసిడి పంటలను పండించాలి
అందరి కడుపులు నింపాలి
ఆకలి కేకలను అరికట్టాలి
అందరిలో నూతనోత్సాహం నింపాలి
అందమైన ప్రకృతిని ఇవ్వాలి
అందరినీ ఆరోగ్యంగా ఉంచాలి
దేశ భద్రతను కాపాడగలగాలి
అందరిలో అపారమైన శక్తి నింపాలి
విశ్వమంతా ప్రశాంతంగా ఉంచాలి

**రచన యం. తారాసింగ్**
**జిల్లా:నాగర్ కర్నూల్**

# ప్రజాస్వామ్యానికి ప్రమాదం!




మోడీ ప్రభుత్వం, బిజెపి కలిసి రాజ్యాంగంపై, దేశంలోని పార్లమెంటరీ ప్రజాస్వామ్య పునాదులపై మరో తీవ్రమైన దాడికి యోచిస్తున్నాయి. "ఒకే దేశం, ఒకే ఎన్నిక" అన్న ఆలోచనను ప్రచారం చేసేందుకు గతేడాది డిసెంబరు చివరి వారంలో బిజెపి 25 వెబినార్లు నిర్వహించింది. ఒకే దేశం, ఒకే ఎన్నిక వుండాల్సిన అవసరంపై ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా ప్రకటనలు చేస్తున్న నేపథ్యంలో బిజెపి ఈ వెబినార్లు నిర్వహించింది. రాజ్యాంగ దినోత్సవమైన నవంబరు 26న 80వ ప్రిసైడింగ్ అధికారుల సమావేశంలో తాజాగా మోడీ ఈ అంశాన్ని ప్రస్తావించారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ బిజెపి వెబినార్లలో పలు వాదనలు వినిపించారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల పెద్ద మొత్తంలో ధనం ఆదా అవుతుందని, పదే పదే ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందని ఫలితంగా అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందని, తద్వారా అధికారుల దృష్టి మళ్లడానికి అవకాశం వుంటుందని ఇలా పలు వాదనలను తీసుకొచ్చారు. ఒక వెబినార్‌లో బిజెపి ప్రధాన కార్యదర్శి భూపేంద్ర యాదవ్ మాట్లాడుతూ, "ఎన్నిక అనేది ప్రజాస్వామ్యానికి ఒక మార్గం వంటిది, కానీ పలుసార్లు ఎన్నికలు నిర్వహించడం వల్ల అది కేవలం ప్రజాస్వామ్య లక్ష్యంగా మాత్రమే మారిపోవడం కనిపిస్తోందని వ్యాఖ్యానించారు.

**పాలన వెనుకపడుతుంది**

పలుసార్లు ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్యానికి మరీ ముఖ్యంగా పాలనకు మంచిది కాదన్నది ఇందులో అంతర్లీనంగా వున్న సందేశం. రైతుల పోరాటానికి సంబంధించి భారత్‌లో ప్రజాస్వామ్యం చాలా ఎక్కువై పోయిందని నీతి అయోగ్ సిఇఓ అమితాబ్ కాంత్ వ్యాఖ్యానించడానికి అనుగుణంగానే పై వ్యాఖ్యలు వున్నాయి. 'ఒక దేశం, ఒకే ఎన్నిక' అన్న పిలుపు అంతిమంగా 'ఒక దేశం, ఒక నేత'కు దారి తీస్తుంది. పైగా, ఇది చర్చించాల్సిన అంశం కాదని, భారత దేశానికి అవసరమైన అంశమని ఆ నేత ప్రకటించేశారు కూడా.

అన్ని స్థాయిల్లో కలిసి ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం (స్థానిక సంస్థల ఎన్నికలను కూడా రాష్ట్ర, జాతీయ స్థాయి ఎన్నికలతో కలిసి నిర్వహించాలని కొంతమంది బిజెపి నేతలు కోరుతున్నారు), అందుకు రాజ్యాంగపరంగా అవసరమైన మార్పులు తీసుకురావడం వల్ల మౌలికంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్వభావమే మారిపోతుంది, దేశంలో ఫెడరలిజం నాశనమైపోతుంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలన్న ప్రతిపాదన చట్టసభకు ప్రభుత్వం జవాబుదారీని చేస్తున్న రాజ్యాంగ నిబంధనను మార్చాల్సి వుంటుంది. రాజ్యాంగం ప్రకారం, అవిశ్వాస తీర్మానం నెగ్గినా లేదా ద్రవ్య బిల్లుపై ఓడిపోయినా ప్రభుత్వం రాజీనామా చేయాల్సి వుంటుంది. ప్రత్యామ్నాయం ప్రభుత్వం ఏర్పాటు చేయలేనపుడు చట్టసభను రద్దు చేస్తారు. మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారు. లోక్‌సభకు లేదా రాష్ట్రాల అసెంబ్లీలకు కచ్చితంగా స్థిరమైన పదవీ కాలాన్ని రాజ్యాంగంలో పొందుపరచలేదు.

2017లో చర్చా పత్రంలో, 2018లో లా కమిషన్ ముసాయిదా నివేదికలో నీతి ఆయోగ్ పలు ప్రతిపాదనలు చేసింది. ప్రస్తుతమున్న రాష్ట్ర అసెంబ్లీల్లో కొన్నింటి పదవీ కాలాన్ని తగ్గించడానికి లేదా పొడిగించడానికి ఉద్దేశించినవే ఈ ప్రతిపాదనలన్నీ. అలా తగ్గించడం లేదా పొడిగించడం వల్ల లోక్‌సభ ఎన్నికలతో కలిపి వాటిని నిర్వహించడానికి లేదా ఐదేళ్ల పదవీ కాలంలో కేవలం రెండు సార్లు మాత్రమే ఎన్నికలు నిర్వహించడానికి వీలు వుంటుందన్నది ఆ ప్రతిపాదనల సారాంశం. అసెంబ్లీ కాలపరిమితిని తగ్గించడం లేదా పొడిగించడం ఈ రెండు చర్యలు ప్రజాస్వామ్య విరుద్ధమైనవే. పైగా శాసనసభ్యులను ఎన్నుకునేందుకు పౌరులకు గల మౌలిక హక్కులను ఇది ఉల్లంఘించడమే.

సభను పదవీ కాలం మధ్యలోనే రద్దు చేయడం, తదనంతరం ఎన్నికలు నిర్వహించడాన్ని నివారించేందుకు పదవీ కాలాన్ని స్థిరంగా నిర్దేశిస్తున్నారు. దీని పర్యవసానాలు చాలా ప్రమాదకరంగా వుంటాయి. లోక్‌సభ రద్దును నివారించలేనపుడు, మిగిలిన పదవీకాలం ఎక్కువగా లేకపోయినపుడు తదుపరి లోక్‌సభను ఏర్పాటు చేసేవరకు రాష్ట్రపతి తాను నియమించిన మంత్రిమండలి సలహాలు, సూచనలతో దేశ పాలనా వ్యవహారాలు సాగించవచ్చనేలా నిబంధన రూపొందించవచ్చని నీతి ఆయోగ్ పత్రంలో చేసిన ఒక ప్రతిపాదన పేర్కొంటోంది. ఈ దారుణమైన ప్రతిపాదన రాష్ట్రపతిని ప్రభుత్వ అధినేతగా చేస్తుంది. ఇది దొడ్డిదారిన కార్య నిర్వాహక అధ్యక్షుడిని తీసుకురావడమే. రాష్ట్రాల అసెంబ్లీలకు సంబంధించి కూడా ఇదే వైఖరిని సూచించారు. అక్కడ గవర్నర్ స్వల్ప కాలానికి పాలనా పగ్గాలు చేపట్టవచ్చు.

స్థిరమైన పదవీ కాలాన్ని నిర్దేశించడమంటే సభలో సుస్థిరమైన మెజారిటీ వున్న పాలక పార్టీ సభను రద్దు చేసి, ముందస్తు ఎన్నికలకు సిఫార్సు చేయలేదు. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తే, ఆ వెనుకే ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని నిర్వహించేందుకు కొత్త నేత పేరును పేర్కొంటూ తీర్మానాన్ని చేయాల్సి వుంటుందని లా కమిషన్ నివేదికలో ప్రతిపాదించారు. దీన్ని 'నిర్మాణాత్మకమైన అవిశ్వాసపు ఓటు' అని పేర్కొన్నారు. అంటే, సభ లోని సభ్యులు ప్రభుత్వాన్ని తొలగించినప్పటికీ ఏదో రకమైన ప్రత్యామ్నాయ ప్రభుత్వం వుంటుంది. లేదా ప్రజల అభీష్టానికి ఏమాత్రమూ ప్రాతినిధ్యం వహించని విధంగా సంకీర్ణ ప్రభుత్వమైనా వుంటుందని అర్థం. ఇక్కడ స్థిరమైన పదవీకాలాన్ని నిర్దేశించడం ద్వారా సుస్థిరతకు ప్రాధాన్యతనిస్తున్నారు. ఓటర్ల అభిప్రాయాలు, వారి ఎంపికలకు అస్సలు ప్రాధాన్యతే ఉండదు. ఇటువంటి వ్యవస్థలో రాష్ట్ర చట్టసభలు, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి కేంద్రీకృతమైన నియంత్రణ ఏర్పాటవుతుంది. ప్రభుత్వం తన మెజారిటీని కోల్పోయిన పక్షంలో సభను రద్దు చేసే అధికారాలను కత్తిరించిన తర్వాత ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి ఐదేళ్ళ నిర్దిష్ట కాలపరిమితి అవసరమవుతుంది. ఇటువంటి ప్రభుత్వం గవర్నర్ ఆలోచనలు, నిర్ణయాలపైనే ఆధారపడాల్సి వస్తుంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన నాయకుడు ఎవర్నది గవర్నర్ నిర్ణయించాల్సి వుంటుంది. ఎన్నికలను ఎదుర్కొంటామన్న భయం లేకుండా చట్టసభల సభ్యులు అటూ ఇటూ పార్టీలు మారడానికి ఈ నిర్దేశిత కాలపరిమితి ఒక లైసెన్స్‌గా మారుతుంది.

జగ్‌దీప్ ధన్‌కర్, భగత్ సింగ్ కొషాయిరి, అరిఫ్ మహ్మద్ ఖాన్ వంటి గవర్నర్లు వున్నపుడు కేంద్రం తరపున ఏజెంట్లుగా వ్యవహరించినపుడు ఎటువంటి గందరగోళం నెలకొంటుందో ఎవరైనా ఊహించవచ్చు. పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలను తీసుకొచ్చేందుకు రాజ్యాంగపరంగా పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేయాల్సి వుంటుంది. రాజ్యాంగంలోని 85వ అధికరణ (లోక్‌సభ రద్దు), 172వ అధికరణ (రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి), 174వ అధికరణ (రాష్ట్ర అసెంబ్లీ రద్దు), 356వ అధికరణ (రాజ్యాంగ యంత్రాంగం వైఫల్యం)లకు సవరణలు చేయాల్సి వుంటుంది. ఇవికాకుండా ప్రజా ప్రాతినిధ్య చట్టానికి, ఇతర నిబంధనలకు సవరణలు చేయాల్సి వుంటుంది. 2014లో తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నప్పటి నుండి బిజెపి ప్రతిసారి 'ఒక దేశం, ఒక ఎన్నిక' అన్న ఆలోచనను తెర పైకి తెస్తూనే వుంది. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఇరువురు కూడా ఈ భావనను సమర్థించారు.

బిజెపి ప్రస్తుతం సాగిస్తున్న ప్రచారం, దీనిపై పెట్టిన దృష్టి చూస్తుంటే ఈ దిశగా చాలా తీవ్రమైన కృషే చేస్తోందని అర్థమవుతోంది. రాజ్యాంగ సవరణలు, మార్పులు పాలక పార్టీ నిరంకుశత్వ చర్యలకు ప్రధాన అవరోధాలుగా నిలుస్తాయని ఆలోచించడం పెద్ద తప్పు కాగలదు. 370వ అధికరణను రద్దు చేయడానికి, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని ధ్వంసం చేయడానికి రాజ్యాంగబద్ధంగానే ప్రయత్నించడం మనం చూశాం. మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎప్పుడు ఈ దిశగా అడుగులు వేస్తుందో ప్రతిపక్షానికి తెలియదు. ఇందుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ చాలా జాగ్రత్తగా వుండాలి. 370వ అధికరణ రద్దుపై కాంగ్రెస్ ఊగిసలాట ధోరణిని బిజెపి పూర్తిగా సొమ్ము చేసుకుంటోంది.

ఈ నిరంకుశ 'ఒక దేశం, ఒక ఎన్నిక' పథకం వల్ల ఎక్కువగా నష్టపోయేది ప్రాంతీయ పార్టీలే. ప్రధానంగా రాష్ట్రాల్లో అధికారంలో వున్న పార్టీలే. రాష్ట్ర ప్రభుత్వానికున్న పరిమిత అధికారాలు పోతాయి. గతంలో మాదిరిగా అసెంబ్లీ రద్దుకు సిఫార్సు చేయడం లేదా అసెంబ్లీ ఎన్నికలకు తమదైన రాజకీయ ఎజెండా రూపొందించుకోవడం వంటి ప్రజాస్వామ్య నిబంధనల ప్రక్రియ గాలికిపోతుంది. దాని స్థానంలో అసెంబ్లీ ఎన్నిక అంటే పార్లమెంట్‌కు నిర్వహించే కేంద్ర ఎన్నికగా మారిపోతుంది. ఒడిషా లోని బిజూ జనతాదళ్, తెలంగాణ లోని టిఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్ లోని వైఎస్ఆర్‌సిపి వంటి పార్టీలు అవకాశవాదం, ఆధిపత్యం కారణంగా మోడీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులపై ఇటువంటి అనేక దాడులకు దిగుతోంది. ఆయా ప్రభుత్వాలు వెంటనే మేల్కొని, ఈ నిరంకుశమైన, ప్రజాస్వామ్య విరుద్ధమైన, ఫెడరల్ వ్యతిరేకమైన చర్యను తీవ్రంగా వ్యతిరేకించాలి. ఈ పార్టీలు మిగిలిన ప్రతిపక్షంతో చేతులు కలిపితే బిజెపి దుర్మార్గపు చర్యలను ఓడించగలుగుతాం.

# పలు డివిజన్లో 70 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన





బాలాపూర్ : ప్రజాపాలన : మహేశ్వరం నియోజకవర్గం లోనీ మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ,13వ,14వ, 33వ, 34వ పలు డివిజన్లో 70 లక్షల రూపాయల వ్యయంతో కూడి న అభివృద్ధి పనులకు మన తెలం గాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబి తా ఇంద్రారెడ్డి చేతుల మీదగా శని వారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ.... కాలనీలో భూగర్భ డ్రైనేజీ, అదేవిధంగా త్రాగునీటి, సమస్యలు అతి తొందరలో పనులు జరుగు తాయని కాలనీవాసులు అందరికీ హామీ ఇస్తూ, మున్సిపల్ అధికారు లకు ప్రజాప్రతినిధులకు ప్రజల సమస్యలు వారికి అనుకూలంగా నిర్ణయం ప్రజల సమస్యలు తీర్చినప్పుడే నిజమైన లీడర్ అని కొనియాడారు. వివిధ డివిజన్ల స్థానిక కార్పొరేటర్లు మాట్లాడుతూ ..... కాలనీలో డ్రైనేజ్ పైప్ లైన్లు తో పాటు ఏ సమస్యలైన మంత్రి ఆదేశానుసారం సహకారంతో ముందుకెళ్తాం టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంతవరకు ప్రజల సంక్షేమ పథకాలకు డోకా లేదని హామీ ఇస్తూ, కాలనీలో ప్రతి సమస్యను మా దృష్టికి వచ్చిన వెంబడే అమలు చేస్తామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దిప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ కమిషనర్ బి సుమన్ రావు, డి ఈ సత్యనారాయణ, ఏ ఈ కృష్ణయ్య, కార్పొరేషన్ సిబ్బంది, కార్పొరేషన్ కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, వేముల నరసింహ్మ, భీమ్ రాజ్, నందా, కరుణానిధి, ఎల్లమ్మ (శ్రావణ్) టిఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షులు సిద్ధాలా లావణ్య బీరప్ప, వర్కింగ్ అధ్యక్షులు కామేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అర్కలా భూపాల్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, నవీన్ కుమార్ గౌడ్, ధనలక్ష్మి రాజు, విజయలక్ష్మి రాజు ముదిరాజ్, గజ్జల రామచం దర్, కీసర గోవర్ధన్ రెడ్డి, పసునూరి బిక్షపతి చారి, కార్పొరేటర్లు బీసీ సెల్ అధ్యక్షులు దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు శీను నాయక్, కో ఆప్షన్ సభ్యులు జటావత్ రవి నాయక్, జంగయ్య, చప్పిడి సంతోష్ రెడ్డి, నాగేందర్ గౌడ్, టిఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు, మహిళామణులు ,కాలనీవాసులు పాల్గొన్నారు.

## సోమవారం రోజున రైతు వ్యతిరేక చట్టలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై నిరసన ర్యాలీ



జగిత్యాల, జనవరి 09 (ప్రజాపాలన): తేదీ 11 జనవరి సోమవారం రోజున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన రైతు వ్యతిరేక చట్టాలపై నిరసనగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలో ఐకేపి వరిధాన్యం కోనుగోలు కేంద్రాలను యుధావిధిగా కోనసాగించాలని డిమాండ్ చేస్తు గ్రాడ్యుయేషన్ శాసన మండలి సభ్యులు టి. జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన సోమవారం ఉదయం 10 గంటలకు జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించే కార్యక్రమం కలదు. కావున కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని డీసీసీ ప్రెసిడెంట్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు.

## జగిత్యాల జిల్లాలో పౌర హక్కుల సంఘం నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు

**పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు**



జగిత్యాల, జనవరి 09 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామం నుండి ఆదివారం రోజున తెలపెట్టిన పాదయాత్రను నిర్వీర్యం చేసేందుకు పౌరహక్కుల సంఘం నేతలను జగిత్యాల జిల్లా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు తెలిపారు. జగిత్యాలలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ పాదయాత్ర కొనసాగనుందని తెలిపారు. పాదయాత్ర ఏర్పాట్లలో నిమగ్నమైన పౌర హక్కుల నేతలను వాహనంలో పోతుండగా పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. అరెస్ట్ చేసిన నేతలను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తు అరెస్ట్ చేసిన పౌర హక్కుల నేతలను ఎక్కడ ఉంచారో? ఏమి చేశారో? సమాచారం ఇవ్వడం లేదని నారాయణ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా తెలంగాణాలో పౌరహక్కుల సంఘం జనవరి 10-11తేదీలలో పాదయాత్ర నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటి సభ్యులను వాహనంలో పోతుండగా పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేశారని ఆయన పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వ ఫాసిస్ట్ చర్యలను ఖండించాలని ప్రజలకు ప్రజాస్వామ్యవాదులకు ప్రజాసంఘాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే బేషరతుగా విడుదల చెయ్యాలని నారాయణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పట్టణ ప్రగతి భాగంగా మీర్పేట్ కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి




**తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజా పాలన న్యూ ఇయర్ క్యాలెండర్ ని ఆవిష్కరిస్తున్న దృశ్యం**

బాలాపూర్ : ప్రజాపాలన : బాలాపూర్ మండలం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనం తీసుకొని, 32 డివిజన్ కార్పొరేటర్ వేముల నరసింహ్మ పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగం గా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు పలు కాలనీలలో ఇంటింటికి వెళ్లి వా రి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ప్రజలు కాలనీ వాసులు చెప్పే సమస్యలను తీర్చాలని స్థానిక కార్పొరేటర్ కు మరియు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు సాధ్యమైనంతవరకు తక్షణవే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజా పాలన (స్నేహ టీవీ) క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీపు లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి,మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, డి ఇ సత్యనారాయణ, ఏ ఇ కృష్ణయ్య, మున్సిపల్ అధికారులు సిబ్బంది, మీరు పేట మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎన్ పార్టీ అధ్యక్షులు సిద్ధాల లావణ్య బీరప్ప, స్థానిక కార్పొరేటర్ వేముల నరసిం హ్మ, మీర్పేట్ కార్పొరేషన్ కార్పొరేట ర్లు ఆర్కాల భూపాల్ రెడ్డి, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, ముద్ద పవ న్ కుమార్, ఇంద్రావత్ రవి నాయక్, సిద్ధాల బీరప్ప, టిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు కామేశ్వర్ రెడ్డి, నవీన్ కుమార్ గౌడ్, గజ్జల రామ్ చందర్, ధనలక్ష్మి రాజు, జిల్లెల అరుణ ప్రభా కర్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయక ులు చప్పిడి సంతోష్ రెడ్డి, నాగేందర్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు దిండు భూపేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీని వాస్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు జటావత్ రవి నాయక్, జంగయ్య, పల్లె రవి గౌడ్, టిఆర్ఎస్ అభిమా నులు, మహి ళా మణులు, టిఆర్ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సెకండ్ హొామ్ బ్రేకర్స్ ను ప్రారంభించిన మంత్రి




బాలాపూర్ : ప్రజాపాలన : రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్ బీ.ఐ బ్యాంకు పక్కన సెకండ్ హొామ్స్ బేకరీ నీ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు హాజరైనారు.బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యురాలు సమైక్య జ్యోతిక భర్త అశోక్ మరియు మిత్ర బృందంతో కలసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... సెకండ్ హొామ్ బేకర్స్ నిజమా న్యాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రదేశంలో నాణ్యమైన, రుచికరమైన, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంచడం అనుకూలమైన రేట్లతో కాలనీ వాసులకు ఇవ్వడం గొప్ప విశేషం మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత అనంతరం మాట్లాడుతూ.... పరిశుభ్రమైన ఆహారం, పిండి పదార్థాలతో శు భ్రత పాటించి ఇక్కడున్న కాలనీ వాసులకు అనుకూలమైన రేట్లతో సెకండ్ హొామ్స్ బేకరీ లో ఉ ంటాయని నమ్మకం ప్రజల్లో కలిగించినప్పుడు అంచెలంచెలుగా వ్యాపారంలో ఎదుగుతారునీ అన్నారు. యజమానికి మేనేజ్మెంట్ వారికి శుభ్రత పరిశుభ్రత పాటించగలరు అని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, మీర్పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు శోభ ఆనంద్ రెడ్డి, సూర్ణగంటి అర్జున్, బిమిడి స్వప్న జంగారెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, లిక్కి మమతా కృష్ణారెడ్డి, ఏనుగుల రాంరెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు సమైక్య జ్యోతి , సెకండ్ హొామ్స్ బేకరీ కుటుంబ సభ్యులు, శ్రీనివాస్ మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 09 ( ప్రజాపాలన ) : బాధితులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హామీ ఇచ్చారు. శనివారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అనుమానాస్పద స్థితిలో కళ్ళు తిరిగి పడిపోయిన ఘటనలో పలువురు ఆసుపత్రిలో చేరటంతో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, భాదితులని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ఆసుపత్రులలో వైద్య చికిత్సకు పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటులో ఉంచామన్నారు. బాధితులకు ప్రజాప్రతినిధులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఎవ్వరు అధైర్యపడకూడదని తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యాధి బారిన పడ్డవారి ప్రాణాలు కాపాడటం మరియు దాని తీవ్రతను తగ్గించటం కీలకఅంశం అన్నారు. ఇందుకు గాను మూఢ నమ్మకాలను నమ్మకుండా ప్రాథమిక చికిత్స కింద తీసుకోవాల్సిన పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పౌసమీ బసు, మునిసిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, ఏఎంసి చైర్మన్ విజయ్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ అనంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్ళపల్లి రమేష్, మండల అధ్యక్షులు కమాల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి నాయకులు సుభాన్ రెడ్డి, రాం రెడ్డి, ఉపేందర్ రెడ్డి, వైద్య అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు




పాలేరు జనవరి 9 ప్రజాపాలన : ఖమ్మం జిల్లా రూరల్ మండలం దానవాయిగూడెం గ్రామంలో ఈరోజు పాలేరు జనహృదయనేత కందాల ఉపేందర్ రెడ్డి 61వ జన్మదిన వేడుకలను దానవాయిగూడెం గ్రామ ప్రజల సమక్షంలో ఎమ్మెల్యే గారి జన్మ దిన వేడుకలు , మురమళ్ళ ఎస్సీ సెల్ అధ్యక్షుల్ను బట్టపోతుల సతీష్ , ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో లో దమళ్ళ రవి గంగి సర్ప కొండల్,బత్తుల ఉ పేంద్ర,మద్దెల ఉపేందర్,నల్లురి మధు బొండాల వీరభద్రమ్

## జిల్లా వైధ్యాధికారులతో ఎమ్మెల్యే సంజయ్ సమీక్ష సమావేశం



జగిత్యాల, జనవరి 09 (ప్రజాపాలన): జగిత్యాలలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో నిర్వహించినరాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం తర్వాత కరోనా వల్ల కంటి ఆపరేషన్స్ వాయిద పడ్డాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ డాక్టర్ కావడం వల్ల నియోజకవర్గ పేదలకు మూతబిందు కంటి ఆపరేషన్స్ అధునాతన పద్దతిలో చేయుటకు నిర్ణయం తీసుకున్నామని ఐఎంఏ హాల్ లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశానని ఎమ్మెల్యే అన్నారు. జిల్లాలో ఉన్న నేత్ర వైద్య అధికారులను జగిత్యాల పట్టణంలోని ఆరోగ్య కేంద్రాలలో కంటి పరీక్షలు చేసి ఆపరేషన్స్ కు అర్హులైన వారిని గుర్తించి వారంలో 3 రోజులు ఉచితంగా ఆపరేషన్ చేస్తూ మార్చ్ వరకు వెయ్యి ఆపరేషన్స్ చేయాలనే లక్ష్యంతో పని చేయాలని వైద్యాధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్ అడిషనల్ డిఎం%డ%ఎచ్ ఓ సంయుద్దీన్ శ్రీనివాస్ పట్టణ వైద్య అధికారి సతీష్ తదితరులు ఉన్నారు.

# కొవిడ్-19 భాగంగా డ్రై రన్ ప్రారంభం



బాలాపూర్: ప్రజాపాలన : బాలాపూర్ మండలం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోవిడ్ వాక్సినేషన్ డ్రై రన్, కోవిడ్ -19 వాక్సినేషన్ ఇవ్వడానికి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సన్నద్ధం అయ్యారు. తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కోవిడ్-19 వాక్సినేషన్ డ్రై రన్ ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, బాలాపూర్ ( లెనిన్ నగర్ ) మీర్పేట్ లో వైద్యాధికారులు మరియు పారామెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో డ్రై రన్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆరోగ్య పరిరక్ష కులు మాట్లాడుతూ.... మండల పరిధిలోని ఫ్రంట్ లైన్ వైద్య సిబ్బం దికి ముందస్తుగా వాక్సిన్ ఇవ్వడా నికి, పారామెడికల్ సిబ్బందికి శిక్షణా డ్రై రన్ కార్యక్రమము నిర్వహించడం జరిగినది. మండల పరిధిలో (16) ప్రైవేట్ నర్సింగ్ హొామ్స్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బం ది, అంగన్వాడీ టీచర్స్ మరియు ఆశ కార్యకర్తలు మొత్తం (399) మంది సిబ్బందికి కోవిడ్ - వాక్సిన్ నిర్వహణ, వాక్సిన్ ఇచ్చిన పిదప ప్రతికూల లక్షణాలు వచ్చిన యెడల ఎలాంటి చికిత్స నిర్వహించాలినీ, వాక్సిన్ తీసుకున్న పిదప ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలినీ వాటి అంశముల మీద డ్రై రన్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యకమములో డాక్టరు జి. ఉమాదేవి వైద్యాధికారి, డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ బర్కతుల్లా, టి. నర్సింగ రావు సామ జిక అధికారి, కె. వినోద్ కుమార్ హెచ్. ఈ. ఓ., పి. గోవింద రెడ్డి ఆరోగ్య పర్యవేక్షకులు, వి. పద్మశ్రీ పి. హెచ్. ఎన్.కె. సుధాకర్ మేల్ నర్స్ ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందిరా పార్కు వద్ద దీక్ష ప్రారంభించిన సీఎల్పీ..




మధిర, జనవరి 09, ప్రజాపాలన :ఇందిరా పార్కు వద్ద .. దీక్ష ప్రారంభించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క.. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, ఎమ్మెల్సి జీవన్ రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు వి.హనుమంతరావు, కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి,మాజీ ఎంపీ రాజయ్య, పలువురు ముఖ్య నాయకులు...

## హెూమియో వైద్యశాల ప్రారంభం



మధిర, జనవరి 09, ప్రజాపాలన :ఈ రోజు మధిరలో కళామందిరం రోడ్డు లో డాక్టరు పృధ్వి కృష్ణ గారిచే ఏర్పాటు చేసిన హెూమియో వైద్యశాలను ప్రభుత్వ వైద్యులుడాక్టరు శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. ఫార్మసీ నీ కమ్మ సంఘంనాయకులు చెరుకూరి నాగార్జున ప్రారంభించగా %ల్రా% విభాగాన్ని వల్లబి సర్పంచ్ పోట్ల ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూమియో వైద్యులు డాక్టరు పృధ్వి కృష్ణ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులకు,ఇతర్యాధులకు హెూమియోలోప్రత్యేకచికిత్సచేయనున్నట్లు తెలిపారు.

## కోట నాగభూషణం దంపతులకు సన్మానం



మధిర, జనవరి 09, ప్రజాపాలన :విద్యాబుద్ధులు నేర్పించి, ప్రాథమిక దశలోనే చక్కటి భవిష్యత్తుకు మార్గనిర్దేశనం చేసిన గురువర్యులు కోట నాగభూషణం, నాగరత్నం దంపతులను సన్మానించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి గురువులు సూచించిన మార్గంలో నడచుకోవాలన్నారు తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ వరంగల్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ వంగూరు మోహన్ రావు. మధిరలో ఓ వివాహ వేడుకకు హాజరైన మోహన్ రావు దంపతులు, రాయపట్నం లో ఉన్న చిన్ననాటి గురువు, బంధువులు అయిన కోట నాగభూషణం నివాసానికి వెళ్లి కోటనాగభూషణం దంపతులకు నూతన వస్త్రాలు బహూకరించి దీవెనలు పొందారు. వారి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు గడిపి నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.

## పరుగుల రాణీ హిమాదాస్ కు భారత రత్న ఇవ్వాలి



గొల్లపల్లి, జనవరి 09 (ప్రజాపాలన) : భారత దేశానికి ప్రపంచంలో కీర్తిప్రతిష్ఠలు తెచ్చిన పరుగుల రాణి హిమాదాస్ నేడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ?అస్సాం రాష్ట్రా నగావ్ జిల్లా,దింగ్ నివాసి తల్లి జోనాలిదాస్,తండ్రి రొంజిలీదాస్ చిన్న వ్యవసాయా రైతు కుటంబానికి చెందిన ఈమె స్వతహాగా ఫుట్బాల్ ప్లేయర్, 2016 సంవత్సరం లోరాష్ట్ర స్థాయి అథ్లెట్ పోటీల్లో పాల్గొని ద్వితీయ బహుమతి క్రీడాకారిని గుర్తింపు పొందిన తను ప్రత్యేక శ్రద్ధతో వివిధ స్థాయి అథ్లెట్ లలోపాల్గొని ఎన్నో పసిసిడిపతకాలు సాధించిన ఈ చిట్టితల్లి పాదాలాగుర్తులుప్రపంచవీపుపై ముద్రిచబడ్డాయి,రాష్ట్రపతి పురస్కారం దేశప్రదాని ప్రతిపక్ష నేతలు పలువురు ముఖ్యమంత్రులు ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్న మహిళా లోకంచే కీర్తించబడ్డారు విశేషించి ప్రపంచంలో అత్యంత ప్రతిభావంతులైన ప్రజలు వేనోళ్ళ కొనియాడుతూ ఆమెకు భారత రత్న ఇవ్వాలని కోరుతున్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


# బండి ఖమ్మంలో నీమాటల ఆటలు సాగవు

**సంక్రాంతి డూ డూ బసవన్నలా ఖమ్మం వచ్చిన బండి సంజయ్**

**మతోన్మాదం, భావోద్వేగాలను రెచ్చగొడితే ఓట్లు రాలవు**

**ఖమ్మం కార్పొరేషన్లో ఖమ్మం ఖిల్లా పై గులాబీ జెండానే ఎగురుతుంది**

**'బండి' నీ స్థాయిని దిగజార్చికొని మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగునా..?**

**ఖమ్మం జిల్లా అభివృద్ధి మంత్రి పువ్వాడ అజయ్ కే సాధ్యం**

**ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ కి డిపాజిట్లు కూడా రావు**

**టీఆర్ఎస్ కి పోటీ ఏదైనా ఉంటే అది కాంగ్రెసే..!**

**మధిరలో విలేఖర్ల సమావేశంలో బండి సంజయ్ వ్యాఖ్యలపై**

**ఆగ్రహం వ్యక్తం చేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

మధిర, జనవరి 09, ప్రజాపాలన :సంక్రాంతి పండుగ ముందు వచ్చే డూడూ బసవన్న మాదిరిగా ఖమ్మం వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన మతోన్మాద మాటలు ఆటలు ఖమ్మంలో సాగవు అని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్రంగా విమర్శించారు. శనివారం మధిర నియోజకవర్గ కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ నిన్న ఖమ్మం లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పర్యటన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయ్యుండి దిగజారుడు వ్యాఖ్యలు చేయటం ఒక ఎంపీ గా, ఓ రాజకీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి స్థాయిని దిగజార్చేవిగా ఉన్నాయని, వాటిని ఖమ్మం ప్రజలు గమనించారని ఆయన అన్నారు. మతోన్మాద విధానాలతో భావోద్వేగాలతో ఖమ్మం ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తే చైతన్యం కలిగిన ఖమ్మం ప్రజలు బిజెపి కి తగినగుణపాఠం చెపుతారాన్నారు. మంత్రి పువ్వాడ అజయ్ ఖమ్మం లో చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసునని, నీకు దమ్ము.. ధైర్యం ఉంటే మరింత అభివృద్ధి చేస్తానని చెబుతూ పార్టీ విధానాలను ప్రచారం చేసుకోవాలి తప్ప వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా రైతు బంధు పథకం అందుతుందా..!రైతు బీమా... కళ్యాణ లక్ష్మి... కెసిఆర్ కిట్టు... ఆరోగ్య భీమా...ఆరోగ్య భద్రత...ప్రజల సంక్షేమం...రైతు సంక్షేమం కోసం ఏ ఒక్కో పథకాలైన అమలు చేస్తున్నారా..? అనేది ఆలోచించుకొని ప్రజలకి చెప్పాలని హితవుపలికారు. మతాన్ని అడ్డుపెట్టి ప్రజలను రెచ్చగొడితే ఖమ్మం ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు లౌకికవాదం అభ్యుదయ భావజాలం చైతన్యం కలిగిన ప్రజలు బసవన్న మాటలు ఖమ్మం ప్రజలు నమ్మరని వ్యక్తిగత విమర్శలు మాని నీ స్థాయిని దిగజార్చిన కొని మంత్రి పువ్వాడ పై వ్యక్తిగత విమర్శలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని జడ్పీ చైర్మన్ హెచ్చరించారు. ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరటం ఖాయమని వారు తెలిపారు. మంత్రి పువ్వాడ నేతత్వంలో ఖమ్మం జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడిగా ఉండి స్థాయి దిగజార్చేలా విమర్శలు చేస్తే ఖమ్మం ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు. ఖమ్మం కార్పొరేషన్లో ఏ డివిజన్లో నైనా పోటీ అంటూ ఉంటే అది కాంగ్రెస్ తోనే అని బిజెపికి డిపాజిట్ కూడా దక్కదని ఆయన తెలిపారు. ఈ విలేఖర్ల సమావేశంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా వైస్ చైర్ పర్సన్ శీలం విద్యా లత వెంకట్ రెడ్డి, ఎంపీపీ ఎం. లలిత, మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్, టిఆర్ఎస్ పట్టణ బాధ్యులు కనుమూరి వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, టిఆర్ఎస్ నాయకులు కొఠారి రాఘవరావు, చావా వేణు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కటికల సీతారామిరెడ్డి, జేవీ రెడ్డి. ఎర్రగుంట రమేష్ వార్డు కౌన్సిలర్ లు వై వి అప్పారావు, ఇక్బాల్, కపిలవాయి జగన్ పాల్గొన్నారు.





## క్రీడలు క్రీడాకారుల మధ్య స్నేహసంబంధాలను పెంపొందిస్తాయి

**-ఎస్ఐ ముత్యం, ఎంపీపీ ముక్తి సత్యం**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల జనవరి 09,ప్రజాపాలన: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని ఎస్ఐ ముత్యం రమేష్, ఎంపీపీ ముక్తి సత్యం అన్నారు. మండల కేంద్రం లో యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గుండాల, ఆళ్ళపల్లి మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం ఎస్ఐ ముత్యం రమేష్, ఎంపీపీ ముక్తి సత్యం,మండల వైద్యాధికారి డాక్టర్ రవిచంద్, టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు పొలెబొయిన కాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ క్రీడల్లో మొత్తం 28 టీములు పాల్గొంటున్నాయని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గద్దల వెంకయ్యకు నివాళులర్పించిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ రామనాథం



మధిర, జనవరి 09, ప్రజాపాలన :తెలుగుదేశం అభిమాని దళిత నాయకులు టెలిఫోన్ డిపార్ట్మెంట్ విశ్రాంత ఉద్యోగి శ్రీ గద్దల వెంకయ్య 72 (టెలిఫోన్ వెంకయ్య గారు)అనారోగ్యంతో ది30/12/2020న శాశ్వత నిద్రలోనికి వెళ్లినారు ఈ రోజు ది 9/1/2021న మధిర ఎస్సికాలనీలోని వారి స్వగృహం వద్ద జరిగిన జ్ఞాపకార్థకూటమి సంస్మరణ కార్యక్రమంలో వారి చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం దళిత నాయకులు గద్దల కోటేశ్వర్రావు మరియు టీడీపీ నాయకులు గద్దల ప్రకాశరావు,ఆనందరావు సుందరరావు డేవిడ్ చటారి ముసిలి ,సీతమ్మ చిరపంగి ఆశీర్వాదం,శ్యామ్ గట్టిగుండె జయరాజు దారుమళ్ల మణికుమార్ మేడేపల్లి రాణి పగిడిపల్లి కాసిరావు ఎడవల్లి శ్రీధర్ ప్రేమానందం తదితరులు చింతాక్రాంతులై వున్న గద్దల వెంకయ్య గారి సతీమణిని వారి కుమారుడిని ముగ్గురు కుమార్తెలను పలుకరించి వెంకయ్యగారి సేవలను స్మరించుకున్నారు.

### పేదింటి ఆడపడుచులకు వరం లాంటిది కళ్యాణ లక్ష్మీ పథకం:మంత్రి మల్లారెడ్డి



మేడిపల్లి, జనవరి9 (ప్రజాపాలన) :పేదింటి ఆడపడుచులకు వరం లాంటిది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకమని కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్ లతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎం. శ్రీనివాస్, మేడిపల్లి తహసీల్దార్ ఎస్తేరు అనిత, కార్పొరేటర్లు కేతావత్ సుభాష్, కోల్తూరు మహేష్, లేతాకుల మాధవి, మద్ది యుగేందర్ రెడ్డి, తూముకుంట్ల ప్రసన్నలక్ష్మి, కుర్ర షాలిని, అలువాల సరిత, కౌడే పోచయ్య, భీంరెడ్డి నవీన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఇర్ఫాన్, పార్టీ నాయకులు మాడుగుల చంద్రా రెడ్డి, యాసారం మహేష్, బొడిగే కృష్ణ గౌడ్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, అలువాల దేవేందర్ గౌడ్, బండారు రవీందర్, లెతాకుల రఘుపతి రెడ్డి, చెరుకు పెంటయ్య గౌడ్, ఆర్ ఐ ఫణీంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవ్వరు అధైర్యపడొద్దు

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 09 ( ప్రజాపాలన ) : ఎవ్వరు అధైర్యపడొద్దని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బాధితులకు భరోసా కల్పించారు. శనివారం జిల్లా పరిధిలోని వికారాబాద్ మండలానికి చెందిన ఎర్రవల్లి, పెండ్లి మడుగు, నారాయణపూర్ గ్రామాల్లో అనుమానాస్పద స్థితిలో కళ్ళు తిరిగి పడిపోతున్న వారిని సంఘటనా స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్వయంగా డాక్టర్ అయిన ఎమ్మెల్యే పడిపోయిన వారిని పరీక్షించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారందరికీ చికిత్స అందిస్తున్నామని ఎవరికీ ప్రాణాపాయం లేదని వివరించారు. బాధితులకు అవసరమైన టెస్ట్ లు నిర్వహించాలని టెస్ట్ రిపోర్ట్ వస్తేనే క్షుణ్ణంగా దీని గురించి తెలుస్తుందని పేర్కొన్నారు. పరీక్షలు చేసిన అనంతరం పూర్తి వివరాలు సమర్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఫలితాల ఆధారంగా పరిస్థితి చక్కబడేలా అనుసరించాల్సిన కార్యాచరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వీలైనంత వేగంగా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ విజయ్ కుమార్, పిఏసిఎస్ ఛైర్మన్ ముత్యం రెడ్డి, పార్టీ ప్రెసిడెంట్లు కమాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ సుధాకర్ షిండే, ఎంఆర్ఓ రవీందర్, ఎంపిఓ నాగరాజు, కౌన్సిలర్ అనంత్ రెడ్డి, సర్పంచ్ బుచ్చి రెడ్డి, నాయకులు సత్తయ్య గౌడ్, రాం రెడ్డి, గఫార్, సుభాన్ రెడ్డి, బందయ్య, ఉపేందర్ రెడ్డి, గిరీష్ కొఠారి, వైద్యులు, ఎక్సైజ్ పోలీసులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ జోన్ నుండి రెసిడెన్షియల్ జోన్ గా మార్చాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం

జగిత్యాల, జనవరి 09 (ప్రజాపాలన):జగిత్యాల పట్టణంలోని 18వ వార్డ్ ప్రజలు తమ వార్డ్ స్కూల్ జోన్ లో ఉండడం వలన గత కొన్ని సంవత్సరాలుగా గృహ నిర్మాణ పర్మిషన్ లకు బ్యాంక్ లోన్ తదితర విషయాలలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ కౌన్సిలర్ చుక్క నవీన్ బండారు రాజుకుమార్ కత్రోజ్ గిరి భిక్షపతి తదితరులు ఉన్నారు.

# స్పాండిలైటిస్ - ఇక నో ప్రాబ్లమ్



మనిషిని అచేతనావస్థతలోకి నెట్టేసే వ్యాధులలో ముఖ్యమైనది స్పాండిలైటిస్. నడుమునొప్పి, మెడనొప్పితో మొదలై శరీర కదలికలను పూర్తిగా నియంత్రించగల స్పాండిలైటిస్‌కు జెనెటిక్ హోమియో చికిత్సావిధానంతో సులభంగా నయం చేయవచ్చంటున్నారు మనూస్ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకర్ మను.

మెడ నొప్పికి, నడుమునొప్పికి అతి సాధారణ ముఖ్య కారణం స్పాండిలైటిస్. చిన్న చిన్న నొప్పులను అశ్రద్ధ చేయడంతోపాటు వెన్నెముకకు చెందిన ఎముకలలో జరిగే దీర్ఘకాలిక మార్పుల కారణంగా మొదలయ్యే ఈ స్పాండిలైటిస్ చాలా మందిలో అకస్మాత్తుగా బయటపడి శరీర కదలికలను పూర్తిగా నియంత్రించే పరిస్థితికి కూడా దారితీయవచ్చును. వయసుతోపాటు వెన్నుపూసలో జరిగే సహజ మార్పులకు ఒక ప్రేరేపకం తోడై సహజ నిర్మాణాన్ని దెబ్బతీసి తద్వారా మొదలయ్యే రకరకాల రోగ లక్షణాల సమూహానికి ముఖ్య కారణంగా ఈ స్పాండిలైటిస్‌ని గుర్తించవచ్చును.

సాధారణ లక్షణాలు

ఆధునికత ముసుగులో అలవర్చుకున్న సుఖాలకు ప్రతిఫలంగా అన్ని వయసుల వారిలో మొదలవుతున్న ఈ స్పాండిలైటిస్ మెడ నొప్పి లేదా నడుము నొప్పితో మొదలై భుజాలు, చేతులు, కాళ్ల, తల వంటి భాగాలకు నొప్పి వ్యాపిస్తుంది. తలనొప్పి, చెవులలో శబ్దం రావడం, కళ్లు తిరగడం, చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, సయాటికా, కండరాలు బిగుసుకుపోవడం, నడుము కదలికలు పరిమితం కావడం జరుగుతుంది.

ప్రమాద సూచికలు

నడక, కాళ్ల కదలికలలో అసమతుల్యత. మూత్రం, లేదా విరేచనంపైన నియంత్రణ కోల్పోవడం. దీర్ఘకాలంగా జ్వరం వంటి లక్షణాలతో బాధపడడం. అకస్మాత్తుగా స్పృహ కోల్పోవడం. చాలాకాలంగా అరిచేతులు, కాళ్లలో తిమ్మిర్లు, మంటలు ఉండడం. డిస్క్ సమస్యల కారణంగా నరాలపై ఒత్తిడి పడి తద్వారా మొదలయ్యే లక్షణాలు కనపడడం. కాళ్లలో లేదా చేతులలో బలం తగ్గడం. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే జాగ్రత్తపడడం మంచిది.

ముఖ్యమైనరకాలుజి

సర్వైకల్ స్పాండిలైటిస్: మెడలో ఎముకలను ఎక్కువగా ప్రభావితం చేయడం సాధారణం. మధ్య వయసు వారిలో ఎక్కువగా కనిపించే ఈ రకం వయసు పెరుగుతున్న కొద్దీ వెన్నెముక అంతటా వ్యాపించే అవకాశం ఉంది.

లంబార్ స్పాండిలైటిస్: వెన్నెముక కింది భాగంలో నొప్పితో కూడిన లక్షణాలు మొదలవడం ముఖ్య సంకేతం. స్త్రీలలో ఎక్కువ శాతం కనిపిస్తూ రకరకాల దుష్ప్రభావాలకు దారితీసే స్థితిగా దీన్ని వైద్య పరిశోధన అధ్యయనాలు పేర్కొన్నాయి.

యాంకిలూసింగ్ స్పాండిలైటిస్: వెన్నెముకను ప్రభావితం చేసే ఈ స్పాండిలైటిస్‌ని ఒక ఆటో ఇమ్యూన్ డిజార్డర్‌గా పేర్కొనవచ్చు. వెన్నుపూస, ఎముకలు, బిగుసుకుపోవడం దీని ముఖ్య లక్షణం.

వ్యాధి నిర్ధారణ

శారీరక పరీక్షలు, కేసు హిస్టరీతోపాటు ఎక్స్‌రే, సిటి స్కాన్, ఎంఆర్‌ఐ వంటి ఆధునిక పరిజ్ఞానం ద్వారా వ్యాధి నిర్ధారణ జరగడం సులభం. వీటితోపాటు హెచ్‌ఎల్‌ఎ బి-27, ఆర్‌ఎ, సిఆర్‌పి, ఈఎస్‌ఆర్ వంటి రక్త పరీక్షలు అవసరాన్ని బట్టి సూచించడం జరుగుతుంది. వెన్నుపూసకు గాయాలు, ఆర్థరైటిస్, టిబి వంటి వ్యాధులకు సరైన చికిత్స తీసుకోకపోవడం, సరైన శారీరక శ్రమ లేకపోవడం, కొన్ని రకాల మందుల దుష్ప్రభావాలు, పౌష్టికాహార లోపం, హార్మోన్ల అసమతుల్యత వల్ల స్పాండిలైటిస్ లక్షణాలు మొదలుకావచ్చును.

హోమియో చికిత్స

రోగ మూలకారణాన్ని అన్వేషించి తద్వారా అనారోగ్యం కారణంగా ప్రబలిన రకరకాల లక్షణాలను అంచనా వేసి సరైన జెనెటిక్ మందుల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూర్చే అవకాశం కేవలం హోమియో మందులతో ఉన్నట్లు నిపుణుల అధ్యయనాల్లో తేలింది. అయితే రోగికి సంబంధించి సంపూర్ణ సహకారం, జీవితాంతం తీసుకోవలసిన జాగ్రత్తలు వంటివి ఫలితాలకు ముఖ్య నిర్దేశకాలు అవుతాయి. జీవితాంతం మందులను వాడవలసిన అవసరం లేకపోవడం, ఆహార నియమాలపై నిబంధనలు లేకపోవడం ఆధునిక హోమియో వైద్య విశిష్టత. మనిషి మనిషికి మారే చికిత్సా విధానంలో హోమియో వైద్యుల పర్యవేక్షణ కచ్చితంగా అవసరం. సొంత వైద్యాలకు దూరంగా ఉండడం శ్రేయస్కరం.

## స్కోలియోసిస్‌తో జాగ్రత్త



వెన్నెముక వంకర తిరిగిపోయే స్కోలియోసిస్ సమస్య గురించిన అవగాహన సమాజంలో అతి త క్కువ మందికే ఉంది. ఆ అవగాహనను పెంచేందుకే జూన్ 29వ తేదీని ప్రపంచ స్కోలియో దినంగా నిర్వహిస్తున్నారు. అధ్యయనాల ప్రకారం ప్రతి వెయ్యిమంది పిల్లల్లో 3 నుంచి 5 మంది ఈ స్కోలియోసిస్ బారిన పడుతున్నారు. వెన్నెముక వంకరగా ఉండడాన్ని ఏదో సాధారణ శారీరక లోపంగా భావిస్తారే తప్ప చాలా మంది దీన్ని ఒక వ్యాధిగా గుర్తించడం లేదు. అందుకే చాలా మంది సమస్య విషమించేదాకా డాక్టర్‌ను సంప్రదించడం లేదు. ఎంతో సమర్థవంతమైన శస్త్ర చికిత్సలు, ఇతర వైద్య సేవలు అందుబాటులో ఉన్న ఈ దశలో కూడా చాలా మందికి ఆ విషయమే తెలియదు. స్కోలియోసిస్‌కు సకాలంలో వైద్య చికిత్సలు అందకపోతే క్రమంగా అది గుండెకూ శ్వాసకోశాలకూ మధ్యనున్న ఖాళీని కుదించే ప్రమాదం ఉంది. దీనివల్ల శ్వాస సమస్యలు మొదలవుతాయి. " సమస్య ఒక మోస్తరుగా ఉన్నప్పుడు ఫిజియోథెరపీ కొంత మేరకు ఉపశమనాన్ని ఇస్తుంది. వెన్ను భాగంలోని కండరాల్ని దృఢంగా, సులువుగా కదిలేలా చేసే ఏ వ్యాయామమైనా ఈ సమస్యనుంచి ఊరట కలిగిస్తుంది. అయితే వెన్నెముక 40 శాతానికి మించి వంకర తిరిగినప్పుడు సర్జరీ ఒక్కటే సరియైన పరిష్కారమవుతుంది. ఆ?ధునిక రీతిలో సర్జరీ చేయించుకున్న వారు కేవలం వారం రోజుల్లోనే ఆసుపత్రినుంచి ఇంటికి వెళ్లిపోవచ్చు" అంటున్నారు కామినేని హాస్పిటల్‌కు చెందిన స్పైన్ సర్జన్ డాక్టర్ వి సూర్యప్రకాశ్ రావ్. . ఏమైనా ప్రపంచ స్కోలియోసిస్-డే నిర్వహణ స్కోలియోసిస్ చికిత్సల గురించిన అవగాహనను పెంచడంతో పాటు తొలిదశలోనే సమస్యనుంచి పూర్తిగా బయటపడేందుకు ఎంతో తోడ్పడుతుందనేది వాస్తవం.

# సుఖ నిద్ర కోసం...



రోజుకు ఎన్ని గంటలు నిద్రిస్తున్నామనేది ఎంత ముఖ్యమో, ఏ భంగిమలో పడుకుంటున్నామనేదీ అంతే ముఖ్యం. ప్రత్యేకించి భుజాలు, వెన్ను, మెడ భాగాల్లో నొప్పి ఉన్నప్పుడు, లేదా గురక సమస్య, పాదాల వాపుల వంటి సమస్యలు ఉన్నప్పుడు ఈ భంగిమల ప్రాధాన్యత మరింతగా పెరుగుతుంది. అయితే శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 57 శాతం మంది ఏదో ఒక వైపునే పడుకుంటారని తేలింది. ప్రారంభంలో ఎలా పడుకున్నా మధ్యలోనైనా ఆ భంగిమలోకి మారతారని రిపోర్టులు చెబుతున్నాయి. ఇక 17 శాతం మంది వెల్లకిలా పడుకుంటారని, 11 శాతం మంది పొట్ట మీద పడుకుంటారని ఆ అధ్యయనాలు చెబుతున్నారు ఇక మిగతా కొందరు ఏ రోజుకారోజు వేరు వేరు భంగిమల్లో పడుకుంటారని కూడా ఆ అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. శరీరంలోని వివిధ భాగాల్లో నొప్పులు ఉన్నవారు ఏ భంగిమలో పడుకుంటే మేలో ఆ వివరాలు ఇప్పుడు మీకోసం...

1. భుజం నొప్పికి...

నొప్పి ఉన్న భుజం వైపు తిరిగి పడుకోకూడదు. వెల్లకిలా పడుకోవడమే అన్ని విధాలా ఉత్తమం. నొప్పి లేని మరో భుజం వైపు తిరిగి కూడా పడుకోవచ్చు. కాకపోతే అలా పడుకున్నప్పుడు ఛాతీ కింద ఒక దిండు పెట్టుకోవాలి. ఒక వ్యక్తి మీద చేయి వేసినట్లు భుజాన్ని కాస్త దూరంగా చాపి పడుకోవాలి.

2. వెన్నునొప్పికి...

వెల్లకిలా పడుకుని, వెన్నుకింద సహజమైన ఒంపు నిలిచేలా ఒక దిండు ఉంచుకోవాలి. మోకాలి మడతల కింద కూడా ఒక దిండు కానీ, లేదా మడచిన టవల్‌ను గానీ ఉంచుకోవాలి. అన్నింటినీ మించి వెన్నునొప్పి సమస్య ఉన్నవాళ్లు వెల్లకిలా పడుకోవడమే ఉత్తమమని నిపుణులు చెబుతారు.

ఏదో ఒక వైపు తిరిగి పడుకున్నప్పుడు అదనపు సపోర్టు కోసం మోకాల మధ్య ఒక దిండు ఉంచుకోవాలి. తుంటి సమస్యలు, మోకాళ్ల సమస్యలు ఉన్నవారికి కూడా ఈ విధానం ఉపశమనకరంగా ఉంటుంది.

వెన్నునొప్పి ఉన్నవారు పొట్ట మీద పడుకోవడం వల్ల వెన్ను, మెడ భాగాలు ఒత్తిడి గురవుతాయి. అందువల్ల ఈ భంగిమ వీరికి ఉపయుక్తం కాదు. ఒకవేళ తప్పనిసరి అయితే, పొత్తి కడుపు, తుంటి భాగానికీ మధ్య ఒక దిండు ఉంచుకోవాలి. దీని వల్ల వెన్ను, మెడ భాగాల మీద ఒత్తిడి పడకుండా ఉంటుంది.

3. మెడ నొప్పికి...

ఈ నొప్పి ఉన్నవారు, అటూ ఇటూ పోకుండా మెడను ఒక తటస్థ భంగిమలో ఉంచడం చాలా అవసరం. పొట్టను నేలకు ఆనించి ఎప్పుడూ పడుకోకూడదు. అయితే మెడ కింది ఎక్కువ దిండ్లు పెట్టుకోవడం వల్ల మెడ వంగిపోయే స్థితి ఏర్పడుతుంది. అలా కాకుండా భుజాల కన్నా కొంచెం ఎత్తుకు వచ్చేలా దిండు ఉపయోగించాలి. నిపుణులైతే మడచిన టవల్‌ను మెడకింద పెట్టుకోవడం ఉత్తమం అని చెబుతున్నారు.

4. గురక సమస్యకు

గురక లేదా 'ఆబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా' సమస్యను తగ్గించడానికి ఏదో ఒకవైపు తిరిగి పడుకోవడం గానీ, లేదా పొట్ట మీద పడుకోవాలి. ఇది నాలుక వెనక్కి జరిగి గొంతులో అడ్డుపడి శ్వాసలో అంతరాయం రాకుండా నిరోధిస్తుంది. అలాగే నోట్లోని ఏదైనా కండర కణజాలం అలా అడ్డుపడకుండా కూడా తోడ్పడుతుంది. దీనికి తోడు అరచేతికీ తలకూ కింద ఒక టెన్నిస్ బాల్ ఉంచుకోవడం వల్ల కొంత ఉపశమనంగా ఉంటుంది.

5. ఆసిడ్ రిఫ్లెక్స్

కడుపులోని ఆమ్లాలు నోట్లోకి వచ్చే ఆసిడ్ రిఫ్లెక్స్ (పులి తేన్పులు) సమస్యను నివారించడానికి తల పైకి ఉండేలా దిండులు అమర్చుకోవడం అవసరం.

లేదా మంచం తలవైపు భాగం ఎత్తుగా ఉండేలా మంచం కింద ఇటుకలు పెట్టాలి. అదీ కాకపోతే ఏదో ఒక వైపు తిరిగి పడుకోవడం మేలు.

6. ప్లాంటార్ ఫెసైటిస్

కాళ్లల్లో వాపు ఏర్పడే ఫాంటార్ ఫెసైటిస్ సమస్యకు పాదాలను, మడమలను ఏ మాత్రం ఒత్తిడి పడకుండా విశ్రాంత స్థితిలో ఉంచడం చాలా ముఖ్యం. పాదాలు బిగపట్టినట్టు ఉండే పరిస్థితి లేకుండా చూసుకోవడం కూడా అంతే అవసరం.

# సర్జరీ లేకుండా పరిష్కారం



నడుము నొప్పి.. మెడ నొప్పి.. ఈ రోజుల్లో ఎక్కువ మంది బాధపడుతున్నది ఈ స్పాండిలోసిస్ వ్యాధులతోనే. ఈ సమస్యకు వ్యక్తుల్లోని ప్రాణశక్తి లోపాలే కారణమంటారు ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ కె. శివశంకర్. కొన్ని సందర్భాల్లో స్పాండిలోసిస్ సర్జరీలు ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. అయితే 95 శాతం స్పాండిలోసిస్ వ్యాధులను సర్జరీ లేకుండా హోమియోపతి వైద్యంతో శాశ్వతంగా నయం చేయవచ్చని ఆయన అంటున్నారు.స్పాండిలోసిస్ కారణంగా సర్జరీ చేయించుకున్న వారు అక్కడో ఇక్కడో మనకు కనపడుతూనే ఉన్నారు. కాకపోతే సర్జరీ వల్ల తాత్కాలికంగా కొంత ఉపశమనం అనిపించినా కొద్ది రోజులకే సమస్య మళ్లీ మొదటికొచ్చేసింది అని చెప్పే వారే ఎక్కువ. ఇదేమిటంటే మళ్లీ సర్జరీ చెయ్యాలనడం, అలా ఒకటికి రెండు సార్లు సర్జరీ చేయించుకున్న వారు కూడా మనకు తారసపడతారు. ఈ పరిస్థితే దుర్భరం అనుకుంటే, ఇటీవల ఒక పేరు మోసిన ఆసుపత్రిలో స్పాండిలోసిస్ కారణంగా సర్జరీ చేయించుకున్న ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయాడనే వార్త ప్రముఖ ఆంగ్ల పత్రికలో వచ్చింది. ఒక హోమియోపతి డాక్టర్‌గా ఆ వార్త చూసి విస్మయానికీ తీవ్రమైన వేదనకూ గురయ్యాను. సర్జరీ చేయించుకున్న ప్రతి ఒక్కరికీ ఇలా అవుతుందని కాదు గానీ ఇదీ ఒక పరిణామమే కదా!

సర్జరీ అరుదైన అవసరం..

పరిస్థితి బాగా విషమించిన కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప దాదాపు 95 శాతం స్పాండిలోసిస్ సమస్యలకు సర్జరీ అవసరం లేదు. ఈ మాటను ప్రపంచ ఆరోగ్య సంస్థే బలంగా చెప్పింది. ప్రమాదాల్లో వెన్నుపూసలు దెబ్బ తిన్నప్పుడో, లేదా వెన్నుపాము మీద వెన్నుపూసల మీద లేదా డిస్కులపై ఒత్తిడి పెరిగి ఆ కారణంగా మలమూత్రాలు ఆగిపోయినప్పుడో సర్జరీ అవసరం కావచ్చు. స్పాండిలోసిస్ బాగా ముదిరిపోయిన కొందరిలో రెండు వెన్నుపూసలు ఒకటిగా అతుక్కుపోవచ్చు. కొంత మందిలో పుట్టుకతోనే వెన్నుపూసలు అతుక్కుని (బ్లాక్ వర్టిబ్రా) ఉంటాయి. అలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప సర్జరీ అవసరమే లేదు. స్పాండిలోసిస్ రావడానికి అసలు కారణం వెన్నుపూసలు బలహీనపడటం. అలాంటి వారిలో బలహీనపడిన పూసల మధ్యన ఉండే ఖాళీ తగ్గిపోయి పక్కనే ఉన్న వెన్నుపాము మీద ఒత్తిడి పడుతుంది. అక్కడ మొదలైన నొప్పి మిగతా మరికొన్ని భాగాలకూ పాకుతుంది. ఇందులో భాగంగా వచ్చేవాటిలో సయాటికా సమస్య ఒకటి. వెన్నెముకలో రెండు చోట్ల అంటే మెడ వద్ద, నడుము వద్ద మనకు అనువుగా కదిలే వెసులుబాటు ఉంటుంది. ఈ కదిలే చోట్లలోనే కొందరిలో ఈ పూసలు అరిగిపోవడం గానీ, విరిగిపోవడం గానీ, జరగవచ్చు. సమస్య మెడ వద్ద వస్తే సర్వైకల్ స్పాండిలోసిస్ అనీ, నడుం దగ్గర వస్తే లంబార్ స్పాండిలోసిస్ అనీ అంటారు. ఈ సమస్యలు తలను గానీ మెడను గానీ ఎక్కువ గంటలు వంచి పనిచేసే వారిలోనే అధికంగా కనిపిస్తాయి. స్పాండిలోసిసలో నొప్పి రావడమే కాకుండా ఒక్కోసారి కళ్లు తిరిగి పడిపోవచ్చు. ఈ వ్యాధిలో ఇదో పెద్ద సమస్య. దీనివల్ల రోగి లేచి నడవాలంటేనే భయపడతారు. అంతకన్నా ముఖ్యంగా ఆత్మవిశ్వాసం కోల్పోతారు.

కొన్నింటి సమస్య కాదు..

స్పాండిలోసిస్ సమస్యలకు వృత్తిపరమైన కారణాలే కాకుండా, శరీరానికి అవసరమైనంత క్యాల్షియం తీసుకోకపోవడం, సూర్యరశ్మికి దూరమైన కారణంగా డి- విటమిన్ సరిగా అందకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం కూడా ఈ వ్యాధికి దారి తీస్తాయి. ఒక వేళ ఇవి అందినా శరీరంలోని రక్తం వాటిని సరిగ్గా సంగ్రహించలేకపోవడం కూడా కారణాలుగా ఉంటాయి. అయితే, కారణం ఏదైనా, బలహీనపడిన వెన్నెముకను తిరిగి శక్తివంతం చేసే వైద్యం ఈ స్థితిలో అతి ముఖ్యం. అలా కాకుండా సర్జరీకి సిద్ధమైతే ఏమవుతుంది? ఆధునిక వైద్యులైనా రోగి వచ్చీ రాగానే సర్జరీ చేయాలని అనుకోరు. ముందు సాధారణ వైద్యం, ఫిజియో థెరపీలు, జీవశైలి మార్పులు సూచించడం వంటివి చేస్తారు. విటమిన్- డి, క్యాల్షియం మాత్రలు ఇవన్నీ చెబుతారు. కానీ, ఇవేవీ బలహీన పడిన వెన్నుపూసల్ని మళ్లీ బలోపేతం చేయలేకపోతున్నాయి. చివరగా ఎంచుకునే సర్జరీతో అయినా, దెబ్బతిన్న పూసను తిరిగి బలోపేతం చేయలేరు కదా! అందుకే, దెబ్బతిన్న వెన్నుపూసను తొలగించి ఒక కృత్రిమ పూసను అందులో బిగిస్తారు. కానీ, ఒక పూస దెబ్బతిన్నదీ అంటే మిగతా పూసల పరిస్థితి కూడా అంతంత మాత్రమే అని అర్థం. ఈ రోజున ఒక వెన్నుపూసను తొలగించి కృత్రిమ పూసను బిగించిన ట్లే ఏదో ఒకరోజున ఒక్కొక్కటిగా మిగతా పూసల్ని కూడా తొలగించి కృత్రిమ పూసల్ని బిగించాల్సిందే కదా! ఆ క్రమంలో జీవిత కాలంలో ఎన్ని సర్జరీలు జరగాలి? ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బలంగా గాయమై, ఒకటి రెండు పూసలే దెబ్బతినవచ్చు. అలాంటి సమయాల్లో ఆ పూసల్ని తొలగించి ఆ రెండు కృత్రిమ పూసల్ని బిగించవచ్చు. దానితో సమస్య పూర్తిగానే పోవచ్చు, ఎందుకంటే మిగతా పూసలన్నీ పూర్తిగా, బలంగా ఉన్నాయి కాబట్టి. అలా కాకుండా వెన్నెముకు నిలబెట్టే ప్రాణశక్తే (వైటల్ ఫోర్స్) దెబ్బతిన్నప్పుడు ఒకటి రెండు వెన్నుపూసల్ని మార్చడం వల్ల ప్రయోజనం ఉండదు.

అసలు కారణం ఏమిటి..?

మౌలికంగా శరీర వ్యవస్థనంతా ఆరోగ్యంగా, ధృఢంగా నిలబెట్టేది శరీరంలోని అణువణువునా వ్యాపించి ఉండే వైటల్ ఫోర్స్. దాన్నే మనం ప్రాణశక్తి లేదా జీవశక్తి అంటాం. వివిధ కారణాల చేత ఈ ప్రాణశక్తి కొన్నిసార్లు బలహీన పడుతుంది. దీని వల్ల శరీరంలోని ఏ భాగమైనా బలహీనపడవచ్చు. రోగగ్రస్తం కావచ్చు. స్పాండిలోసిస్ సమస్యలు కూడా అందులో భాగమే. అందువల్ల స్పాండిలోసిస్ సమస్యను సమూలంగా, శాశ్వతంగా తొలగించాలంటే ఆ ప్రాణశక్తిని తిరిగి బలోపేతం చేయడం ఒక్కటే అసలైన చికిత్స అవుతుంది. చెట్టు ఎండిపోతే, ఆకుల మీద, కొమ్మల మీద నీళ్లు చల్లడం కాదు కదా! చెట్టు మొదట్లో నీళ్లు పోస్తాం. హోమియో వైద్యం ఆ పనే చేస్తుంది. అందుకే ఒక వెన్నుపూస దెబ్బతిన్నప్పుడు హోమియో వైద్యం తీసుకుంటే, ఆ తర్వాత మిగతా వెన్నుపూసలు దెబ్బతినే పరిస్థితి రాదు. అలా రోగానికి కాకుండా, మొత్తంగా రోగికే చికిత్స చేసే విధానాన్ని హోమియోపతి అనుసరిస్తుంది. మొత్తంగా చూస్తే 95 శాతం స్పాండిలోసిస్ సమస్యలకు హోమియో వైద్యంలో పక్కా వైద్యం ఉంది.

శాశ్వత చికిత్స...

ప్రాణశక్తి అంటే బయటికి కనిపించే స్థూల శరీరరం కాదు, ఇది కంటికి కనిపించని సూక్ష్మ శరీరం. దీనికి భౌతిక రూపం లేదు. ఇదొక అదృశ్య శక్తి. శరీరమంతా ఇది ఒక ఆసరాగా పనిచేస్తుంది. అందువల్ల వ్యా?ధిగ్రస్తమైనప్పుడు దానికి ఇచ్చే మందులు కూడా అదృశ్య రూపంలోనే అంటే శుద్ధ శక్తి రూపంలోనే ఉండాలి. అలా శక్తి రూపంలో ఇవ్వడానికే హోమియోపతిలో పొటంటైజేషన్ అనే విధానం ఉంది. ఔషధ మూలికాణువుల్ని విస్ఫోటనం కావించే ఈ విధానంలో భౌతిక అంశమే లేని శుద్ధ శక్తి విడుదల అవుతుంది. మనిషిలోని సూక్ష్మ శరీరానికి ఈ కనిపించని ఔషధ శక్తే అసలు సిసలైన వైద్యం అవుతుంది. అయితే, శక్తి కనిపించదని ఒప్పుకునే శాస్త్రవేత్తలే, ఈ ఔషధ శక్తిని ఒప్పుకోవడానికి ఇష్టపడటం లేదు. అందుకే హోమియో మందులు కేవలం ప్లాసిబో గుళికలంటూ వాదిస్తారు. మా వద్దకు వచ్చి వ్యాధి విముక్తులైన వారి రిపోర్టులను ముందు పెడితే, అదేముంది.. ప్రకృతి సహజంగానే కొన్ని వ్యాధులు వాటికవే తగ్గిపోతాయి. ఆ వ్యాధులు అలా తగ్గినవే కానీ, మీరు ఇచ్చిన మందులతో కాదు అనేస్తారు. వారి విషయంలో మాత్రం ఇలా అంటే ఒప్పుకోరు. ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోపోయినా, కోటానుకోట్ల మంది హోమియోపతి వైద్యంతో వ్యాధి విముక్తులవుతున్నారు. 95 శాతం స్పాండిలోసిస్ సమస్యలనుంచి సర్జరీలతో పనిలేకుండా కేవలం మందులతోనే విముక్తమవుతున్నారు. స్పాండిలోసిస్ సమస్యలు తీవ్రతను అనుసరించి 6 నుంచి 12 మాసాల వ్యవధిలో పూర్తిగా తగ్గిపోతాయి . పైగా ఇతర వైద్య విధానాల్లోలా తాత్కాలిక ఉపశమనంగా కాకుండా శాశ్వతంగానే ఈ సమస్య నుంచి విముక్తి లభిస్తుంది.

## తెగిన వేళ్లను అతికించవచ్చు

చేతులుండీ వేళ్లు లేకపోతే... చేతులు ఉన్నా లేనట్లే. చేతి వేళ్లు లేకపోతే ఏ పనీ చేయలేరు. ఒక వస్తువును పట్టుకోవాలంటే చేతి వేళ్లు ఉన్నప్పుడే సాధ్యమవుతుంది. మరి అంతటి ప్రాముఖ్యం ఉన్న వేళు ప్రమాదవశాత్తూ తెగిపోతే జీవితాంతం అలానే గడపాలా? అంటే ఆ అవసరం లేదు. ప్రమాదం జరిగిన వెంటనే ఆధునిక సదుపాయాలున్న ఆస్పత్రిలో, నిష్ణాతులైన వైద్యులను సంప్రదిస్తే చేతి వేళ్లను సర్జరీ ద్వారా అతికించి కాపాడే అవకాశం ఉంటుందని అంటున్నారు ప్లాస్టిక్ అండ్ కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ శశికాంత్.

ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సందర్భంలో చేతికి గాయం అవుతూనే ఉంటుంది. చిన్న గాయమైతే పర్వాలేదు గానీ పెద్దగాయమైతే, చేతి వేలు సగానికి తెగిపోతే, గోరు చితికిపోతే నిర్లక్ష్యం చేయడం ఏ మాత్రం మంచిది కాదు. అదే తగ్గిపోతుందిలే అని సాధారణ చికిత్సలు తీసుకుని వదిలేస్తే ఆ తరువాత చికిత్స తీసుకోవడానికి అవకాశం ఉండదు. చికిత్స తీసుకున్నా ఫలితం ఉండదు. ఇంట్లో కూరగాయలు కోస్తున్న సమయంలో, ఫ్యాక్టరీలో యంత్రాలపై పనిచేసే సమయంలో చేతి వేళ్లు కట్ కావడం జరుగుతూ ఉంటుంది. కొన్ని ప్రమాదాల్లో చేతి వేళ్లు చితికిపోతాయి. కోపంలో గ్లాస్‌ను పగులగొట్టినప్పుడు చేతి వేళ్లకు గాయాలవుతాయి. ప్రమాదం ఎలా జరిగినా, తీవ్రత ఎలా ఉన్నా నిపుణులైన వైద్యులకు చూపించుకోవడం ఉత్తమం.

తెగితే ఏం చేయాలి?

చేతి వేలు పూర్తిగా కట్ అయినట్లయితే, ఆ భాగాన్ని శుభ్రంగా కడిగి ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి, ఐస్‌కవర్‌లో పెట్టుకుని వీలైనంత త్వరగా ఆస్పత్రికి వెళ్లాలి. ప్రమాదం జరిగిన 6 నుంచి 8 గంటలలోగా ఆస్పత్రికి చేరుకునేలా చూసుకోవాలి. సమయంలోగా ఆసుపత్రికి చేరుకుంటే సర్జరీ ద్వారా తెగిన వేలును అతికించే అవకాశం ఉంటుంది. డ్రెస్సింగ్ చేసుకుని, రక్తస్రావం కాకుండా కట్టు కట్టుకుని ఆధునిక సదుపాయాలున్న ఆస్పత్రికి వెళ్తే ఉపయోగం ఉంటుంది. అక్కడ వైద్యులు రక్తనాళాల పరిస్థితి ఎలా ఉంది? కండరాలు ఎంత మేర కట్ అయ్యాయి? టెండాన్స్ ఎలా ఉన్నాయి? తదితర విషయాలను పరిశీలించి అవసరమైన చికిత్సను అందిస్తారు. చేయి పూర్తిగా కట్ అయినప్పుడు కూడా సమయంలోగా ఆస్పత్రికి వస్తే ఆపరేషన్ చేసి చేయి పోకుండా కాపాడే వీలుంది. నరం కట్ అయి చేతి స్పర్శ కోల్పోయినప్పుడు నరాన్ని తిరిగి అతికించడం ద్వారా పోయిన స్పర్శ వచ్చేలా చేయవచ్చు. కండరం బాగా దెబ్బతింటే ఇతర భాగంలో నుంచి కండరం తీసుకుని సర్జరీ ద్వారా అమర్చడం జరుగుతుంది. దీన్ని ఫ్లాప్ సర్జరీ అంటారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారికి చేతులు, కాళ్లు బాగా గీరుకుపోయి ఉంటాయి. లోతైన గాయాలు ఏర్పడతాయి. అటువంటి వారికి ఈ సర్జరీ బాగా ఉపయోగపడుతుంది. ఈ చికిత్సలతో అవయవాలు పనితీరు కోల్పోకుండా కాపాడవచ్చు.

వేలు అతికించే పరిస్థితి లేకపోతే...

కొందరిలో వేలు కట్ అవుతుంది. ఆస్పత్రికి వచ్చే సరికి బాగా ఆలస్యం అవుతుంది. సర్జరీ చేసి వేలు తిరిగి అతికించే పరిస్థితి ఉండదు. అలాంటప్పుడు రీకన్‌స్ట్రక్ట్ సర్జరీ ఉపయోగపడుతుంది. అంటే కాలు వేలును తీసుకువచ్చి చేతికి అతికించడం జరుగుతుంది. చేతి వేలు పూర్తిగా కోల్పోతే కాలు నుంచి వేలును తీసుకుని చేతికి అమర్చవచ్చు. దీనివల్ల చేతితో చేసే పనులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. వస్తువులు పట్టుకోవడంలాంటివి చేసుకోవచ్చు. కొందరికి చేతి వేలు గోరు భాగంలో సగం తెగిపోతుంది. అటువంటప్పుడు కూడా ఇతర భాగంలో కండరాన్ని తీసుకువచ్చి వేలు పూర్వస్థితికి వచ్చేలా చేయవచ్చు. వేలు రూపం కోల్పోకుండా కాపాడవచ్చు. అనుభజ్ఞులైన వైద్యులు మాత్రమే ఈ సర్జరీలను సమర్థవంతంగా చేయగలుగుతారు. చేతికి గాయాలనైప్పుడు చిన్న గాయమే కదా అని నిర్లక్ష్యంగా ఉండిపోతే స్టిఫ్‌నెస్ ఏర్పడి చేతి వేళ్లు కదలలేని స్థితి ఏర్పడవచ్చు. అందుకే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం మరువద్దు.

# ప్రభాస్ తో 'రొమాన్స్'కు ఇద్దరూ రెడీ.. కానీ ఒక్కరికే ఛాన్స్!!



పాన్ ఇండియా యాక్టర్ ప్రభాస్.. తన తదుపరి సినిమా సలార్ ప్రకటించిన రోజు నుండి ఆ సినిమాకు సంబంధించిన ఏదొక వార్త రోజూ వైరల్ అవుతూనే ఉంది. ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేయనున్న ఈ ఊరమాస్ మాఫియా యాక్షన్ ప్యాకెడ్ మూవీలో ప్రభాస్ ప్రధానపాత్రలో కనిపించనున్నాడు. ఇంతవరకు ప్రభాస్ సినిమాలలో కనిపించని క్రూరత్వం వయొలెన్స్ ఈ సినిమాలో చూపించనున్నారు మేకర్స్. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ పోస్ట్ నెట్టింట ఎంతటి బజ్ క్రియేట్ చేసిందో తెలిసిందే. కేజీఎఫ్ లాంటి పాన్ ఇండియా సినిమా తర్వాత ఆ డైరెక్టర్ నుండి వస్తున్న సినిమా అంటే అంచనాలు ఊహకు కూడా అందేలా లేవంటున్నారు అభిమానులు. అలాగే రాధేశ్యామ్ లాంటి క్లాస్ పాన్ ఇండియా లవ్ స్టోరీతో త్వరలోనే థియేటర్లోకి రాబోతున్నాడు డార్లింగ్ ప్రభాస్. అయితే భారీ బడ్జెట్ తో హెూంబలే ఫిలిమ్స్ బ్యానర్ పై విజయ్ కిరగందూర్ నిర్మించనున్న ఈ సినిమాలో హీరోయిన్ ఎవరినేది.. ఇంకా తేలని ప్రశ్న. ఇప్పటికే డైరెక్టర్ తో పాటు చిత్రబృందం కథానాయిక వేటలో పడ్డారు. పాన్ ఇండియా లెవెల్ లో ప్లాన్ చేస్తున్నారు కాబట్టి హీరోయిన్ గా బాలీవుడ్ ఇండస్ట్రీకి చెందిన భామనే సెలెక్ట్ చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే ఇదివరకే భారత్ భామ దిశాపటాని పేరు విరివిగా వినిపిస్తుంది. కానీ దిశానే అని ఇంకా ఖరారు కాలేదు. ఇక తాజాగా స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ పేరు చర్చల్లోకి వచ్చింది. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లకు అవకాశం ఉందట. అయితే బాలీవుడ్ నుండి కత్రినా లేదా దిశా వీరిద్దరిలో ఒకరు మాత్రమే ఫైనల్ అవుతారని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే మరో హీరోయిన్ గా సౌత్ నుండి ఎంపిక చేస్తారని ఇండస్ట్రీ టాక్. మరి అసలు విషయం తెలియాలంటే మాత్రం అధికారిక ప్రకటన వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే.

# సీతా పాప స్టైలిస్తే మాటలు రావ్!-నమ్రత

సూపర్ స్టార్ మహేష్ – నమ్రత జంట గారాల పట్టీ సితారకు ఉన్న సోషల్ మీడియా ఫాలోయింగ్ తెలిసిందే. ఆద్యసితార యూట్యూబ్ చానెల్లో సితార క్యూట్ ఇంటర్వ్యూలు ఇంతకుముందు వైరల్ అయ్యాయి. ఇక సితారకు సంబంధించిన ప్రతి విషయాన్ని నమ్రత శిరోద్కర్.. మహేష్ జంట సోషల్ మీడియాల్లో వైరల్ చేస్తూనే ఉన్నారు. క్యూటీ సితార ఎగ్జయిటింగ్ లైఫ్ స్టైల్ ని ..తన హావభావాల్ని ఫోటోల రూపంలో షేర్ చేస్తూ వాటికి నమ్రత ఇచ్చే క్యాప్షన్లు మురిపెంగా అంతే పోయెటిక్ గా ఉంటాయి. తాజాగా సితార క్యూట్ స్మైల్ పై నమ్రత వ్యాఖ్య వైరల్ గా మారింది. ఆమె(సితార) నవ్వితే మాటలు రావ్ అన్న క్యాప్షన్ తో సితార స్మైలీ ఫోటోని షేర్ చేశారు నమ్రత శిరోద్కర్. దీనికి క్యూటీ అంటూ అభిమానులు సంబరంగా రిప్లయ్ లు ఇస్తున్నారు.



సితార ఇంటి బాల్కనీ నుంచి ఆరుబయట కింది వైపు గార్డెన్ లోకి చూస్తోంది. చిన్నారి వోము చిరునవ్వుతో ఎంతో మనోహరంగా ఆహ్లాదంగా కనిపిస్తోంది. ఆ చిరునవ్వుకి ఫిదా కానిది ఎవరు? అన్నట్టు సితార ఇంతకుముందు వాణిజ్య ప్రకటనలో నటించారు. కానీ బాలనటిగా తెరంగేట్రం ఎప్పుడు? అన్నదానిపై నమ్రత కానీ మహేష్ కానీ ఇటీవల ఎలాంటి అప్ డేట్ చెప్పడం లేదు ఎందుకనో!

# బుట్ట బొమ్మ నెవ్వర్ బిఫోర్ హాట్ లుక్



బాపు శిష్యుడైన త్రివిక్రమ్ పూజాని బుట్ట బొమ్మగా మలిచారు. నిజానికి అల పాత్రలో ఈ ముంబై గాళ్ ట్రెండీగా హాట్ గా కనిపిస్తుందే కానీ.. మరీ పాత కాలం ముత్యాల ముగ్గు సంగీతలా.. రాధాగోపాలం స్నేహలా కనిపించదు. అయినా కానీ మాంత్రికుడు త్రివిక్రమ్ .. రామజోగయ్య శాస్త్రితో కలిసి బుట్ట బొమ్మ అంటూ ఆ సందర్భానికి తగ్గట్టు ఎంతో తెలివైన పదజాలాన్ని వినియోగించారనే చెప్పాలి. ఇక రెగ్యులర్ ఫోటోషూట్లలో మాత్రం పూజా చెలరేగిపోతోంది. నిరంతరం సోషల్ మీడియాల్లో హీటెక్కించే ఫోటోల్ని షేర్ చేస్తోంది ఈ బ్యూటీ. కొద్దిరోజులుగా పూజా హెగ్డే ఇటీవలి ఫోటోషూట్ నుంచి ఓ ఛమక్కు లాంటి ఫోటో అభిమానుల సోషల్ మీడియాల్లో వైరల్ గా మారింది. పూజా లుక్ నెవ్వర్ బిఫోర్ అనిపించేంత హాట్ గా ఉండడంతో ఇది వాట్సాపుల్లోనూ జోరుగా వైరల్ అవుతోంది. పూజా టాప్ టు బాటమ్ టోన్డ్ బాడీతో .. పర్ఫెక్ట్ ఫిజిక్ .. కవ్వించే లుక్ తో మైమరిపించింది. సింపుల్ స్మైల్ తో కిల్లింగ్ చూపులతో కవ్వించేస్తోంది లా. ఇక ఆ గ్రీన్ డిజైనర్ బాడీ ఫిట్ డ్రెస్ తన అందాల్ని పదింతలు ఎలివేట్ చేసిందనే చెప్పాలి. ప్రస్తుతం పూజా .. టాలీవుడ్ లో ప్రభాస్‌తో రాధేశ్యామ్.. అఖిల్ తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రాల్లో నటిస్తోంది. అటు బాలీవుడ్ లోనూ వరుస సినిమాలతో బిజీగా ఉంది.

# నగ్నంగా విరుచుకుపడిన హాట్ షామా

బుల్లి తెర నుంచి వెండితెరకు ప్రమోటైన నటి షామా శికందర్. చాలా మంది ఇతర నటీమణుల్లానే బాలీవుడ్‌లో తనదైన హవా సాగించేందుకు ఈ అమ్మడు గట్టి ప్లాన్ తోనే సిద్ధంగా ఉంది. ఆ క్రమంలోనే షామా వరుస ఫోటో షూట్లతో దుమారం రేపుతోంది. ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో షామా చెలరేగుతున్న తీరు సర్వత్రా హాట్ టాపిక్ గా మారుతోంది. ఇటీ వల వరుస పెట్టి వేడెక్కించే ఫోటో షూట్లతో దుమారం రేపిన షామా మాల్దీవుల విహారం నుంచి అగ్గి రాజేసే బికినీ ఫోటోల్ని షేర్ చేసింది. నిన్న మొన్నటివరకూ ఈ విహార యాత్రలో బికినీలన్నిటినీ గ్యాప్ లెస్ గా షేర్ చేసి అంతకంతకు హీట్ పెంచింది. ప్రస్తుతం మరో ట్రెండీ ఫోటోషూట్ తో యువతరంపై మత్తు చల్లుతోంది. షామా ఒక రకంగా మోహిని అవతారంలోకి మారి మాయ చేస్తోందనే చెప్పాలి. నగ్నంగా ఎద అందాలను ఎంతో కళాత్మకంగా ఊల్ జంతు ఛర్మంతో రూపొందించిన షాలువాతో కవర్ చేసింది. ఆ థై సౌందర్యం ఎక్కడా దాచనేలేదు. డార్క్ షేడ్ లైటింగ్ లో షామా అందం పదింతలు ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటో ట్రెండింగ్ గా మారింది. షామా కెరీర్ సంగతి చూస్తే..



నిరంతరం టీవీ షోలతో బిజీ గా ఉండే ఈ బ్యూటీ 2019లో థ్రిల్లర్ మూవీ బైపాస్ రోడ్ లో నటించింది. ఆ తర్వాత నటించిన సినిమాలేవీ కోవిడ్ వల్ల రిలీజ్ కాలేదట. ఈ గ్యాప్ లోనే ఇలా యూత్ కి కావాల్సిన ఫోటోట్రీట్ ని ఇచ్చి యంగేజ్ చేస్తోంది.




# ఎ1 ఎక్స్ ప్రెస్: చొక్కా విప్పి గాల్లో ఎగరేసి జోరుమీదున్నాడు!

టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ కెరీర్ ల్యాండ్ మార్క్ మూవీ(25వ చిత్రం) ఎ1 ఎక్స్ప్రెస్ త్వరలో రిలీజ్ కి రానుంది. స్పోర్ట్స్ నేపథ్యంలో ఆద్యంతం థ్రిల్లింగ్ ఎంటర్ టైనర్ ఇది. లావణ్య త్రిపాఠి కథానాయికగా నటిస్తోంది. డెన్నిస్ జీవన్ కనుకోలను ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. టిజి విశ్వ ప్రసాద్ – అభిషేక్ అగర్వాల్ – సందీప్ కిషన్ – దయా పన్నెం సంయుక్తంగా .. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ– అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్– వెంకటాద్రి టాకీస్ బ్యానర్లలో నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రీలుక్ పోస్టర్లు ఆకట్టుకోగా.. తాజాగా ఫస్ట్ లుక్ ని చిత్రబృందం రిలీజ్ చేసింది. సందీప్ కిషన్ చొక్కా విప్పి గాల్లో ఎగరేస్తూ మాంచి జోష్ తో కనిపిస్తున్నాడు. హాకీ స్టేడియంలో ఒకటే కోలాహలం కనిపిస్తోంది. గెలుపు తాలూకా ఆనందం సందీప్ ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది. తాజా పోస్టర్ లో మాకో లుక్ ఆకట్టుకుంది. ఇదివరకూ 6 ప్యాక్ తో అదరగొట్టిన సందీప్ స్పోర్ట్ లుక్ కోసం చాలా హార్డ్ వర్క్ చేసిన సంగతి తెలిసిందే. గేమ్ త్వరలో థియేటర్లలో ప్రారంభమవుతుంది అంటూ ఎ1 ఎక్స్ ప్రెస్ నిర్మాతలు తాజాగా ప్రకటించారు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ కి రానుందని వెల్లడించారు. హాకీ క్రీడాకారుడిగా సందీప్ కిషన్ ఆశ్చర్యపరిచే ప్రదర్శన ఇవ్వనున్నాడని తెలిపారు. హిప్ హాప్ తమీజా ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సింగిల్ కింగులం చార్ట్ బస్టర్ గా నిలిచింది. తెలుగు సినీపరిశ్రమలో హాకీ నేపథ్యంలో మొదటి ప్రయత్నమిదే. షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రంలో రావు రమేష్ – మురళి శర్మ– పోసాని కృష్ణ మురళి– ప్రియదర్శి– సత్య తదితరులు నటిస్తున్నారు. కవిన్ రాజ్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. రామజోగయ్య శాస్త్రి– సామ్రాట్ సాహిత్యం అందిస్తున్నారు.

# కొత్త ఏడాది అక్కడ మొదలు పెట్టేసిన 'పుష్ప' బ్యూటీ

టాలీవుడ్ లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా అనడంలో సందేహం లేదు. గత ఏడాది సరిలేరు నీకెవ్వరు మరియు భీష్మ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు ప్రస్తుతం అల్లు అర్జున్ తో 'పుష్ప' సినిమాలో నటిస్తోంది. ఇంకా శర్వానంద్ తో ఒక సినిమాను తమిళంలో కార్తీతో మరో సినిమాను కూడా చేస్తోంది. ఈ ఏడాది సౌత్ లో ఈవెం అరడజనుకు పైగా సినిమాలు ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతుంది. ఇంత బిజీగా ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్ లో కూడా అడుగు పెట్టబోతుంది. ఒకేసారి రెండు సినిమాల్లో ఈ అమ్మడికి ఆఫర్లు వచ్చినట్లుగా ఆమధ్య ప్రచారం జరిగింది. తాజాగా బాలీవుడ్ మూవీ షూటింగ్ లో ఈవెం పాల్గొంటుంది. సిద్దార్థ్ మల్హోత్రా హీరోగా రూపొందుతున్న మిషన్ మజ్ను సినిమా షూటింగ్ లో రష్మిక పార్ట్ అయ్యిందట. ఈ ఏడాదిని బాలీవుడ్ సినిమాతో రష్మిక ప్రారంభించింది. మిషన్ మజ్ను సినిమాతో పాటు ఈ అమ్మడు బాలీవుడ్ మెగాస్టార్ అమితాబచ్చన్ నటించబోతున్న ఒక సినిమాలో ఆయనకు కూతురుగా కూడా నటించేందుకు ఎంపిక అయ్యింది. ఈ రెండు సినిమాలు కూడా ఈ ఏడాది లోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ రెండు సక్సెస్ అయితే బాలీవుడ్ నుండి ఈ అమ్మడికి వరుసగా ఆఫర్లు వచ్చే అవకాశం



లేకపోలేదు. అందుకే సౌత్ లో కాస్త సినిమాల ఎంపిక ను ఈవెం తగ్గించిందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. సౌత్ ప్రేక్షకులు మాత్రం ఈవెం బాలీవుడ్ కు వెళ్లడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989